17 వ వసంతంలోకి సూర్య
రంగారెడ్డి-వికారాబాద్-మేడ్చల్
బుధవారం 31 జనవరి 2024
పేజీలు : 13

## దేశం కోసం ప్రాణాలర్పించిన వారి త్యాగాలను గుర్తించాలి

### కలెక్టర్ శశాంక



రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (జనవరి 30): దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలర్పించి అమరులైన వారి త్యాగాలను గుర్తిస్తూ బావి తరాలకు తెలియజేయడం మన బాధ్యత అని జిల్లా కలెక్టర్ శశాంక అన్నారు. మంగళవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో జాతిపిత మహాత్మాగాంధీ వర్ధంతిని పురస్కరించుకుని జిల్లా కలెక్టర్ శశాంక నేతృత్వంలో సంస్మరణ దినోత్సవం నిర్వహించారు. మహాత్మా గాంధీ చిత్ర పటానికి జిల్లా కలెక్టర్ శశాంక పూలమాల వేసి ఘనంగా నివాళ్ళు అర్పించారు. మిగతా 2లో

## మహాత్మగాంధీ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరం కృషి చేయాలి

- జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ పట్నం సునీతారెడ్డి
- జడ్పీ ఆఫీస్‌లో గాంధీజీ చిత్రపటానికి నివాళులర్పించిన సునీతారెడ్డి



జడ్పీ ఆఫీస్‌లో గాంధీజీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న సునీతారెడ్డి.

వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్‌న్యూస్(జనవరి30):మహాత్మగాంధీ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరం కృషి చేయాలని జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ పట్నం సునీతారెడ్డి తెలిపారు.మహాత్మ గాంధీ వర్ధంతి సందర్భంగా మంగళవారం జిల్లా పరిషత్తు కార్యాలయంలో ఆమె మహాత్ముడి చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లు అర్పించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ....మహాత్ముడు చూపిన మార్గం ఆదర్శనీయమన్నారు.ఈ కార్యక్రమంలో జడ్పి వైస్ చైర్మన్ విజయ్ కుమార్, సీఈఓ జానకి రెడ్డి, జడ్పిటీసీ రాందాస్ నాయక్, అధికారులు పాల్గొన్నారు.

### సీఎం హెూదాలో ఫిబ్రవరి 5న

# కొడంగల్‌లో రేవంత్‌రెడ్డి పర్యటన

### సీఎం పర్యటనకు పటిష్ఠ ఏర్పాట్లు చేయాలని అధికారులకు జిల్లా కలెక్టర్ ఆదేశాలు



కొడంగల్, మేజర్ న్యూస్ (జనవరి 30 ): కొడంగల్ ఎమ్మెల్యేగా విజయం సాధించిన రేవంత్‌రెడ్డి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత మొదటి సారిగా ఫిబ్రవరి 5న కొడంగల్‌లో పర్యటించనున్నారు. సీఎం పర్యటన సందర్భంగా మంగళవారం కొడంగల్ క్యాంపు కార్యాలయంలో వికారాబాద్ జిల్లా ఎస్పీ ఎన్.కోటిరెడ్డి, నారాయణపేట జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, వికారాబాద్, నారాయణపేట అదనపు కలెక్టర్‌లు రాహుల్‌శర్మ, లింగ్యానాయక్, మయాంక్ మిట్టల్‌లతో జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి కొడంగల్ నియోజకవర్గంలో చేపట్టబోయే వివిధ కార్యక్రమాలపై చర్చించారు. సీఎం పర్యటనలో భాగంగా కొడంగల్ శ్రీ వేంకటేశ్వరస్వామి దేవస్థాన దర్శనం, హెలిప్యాడ్, పార్కింగ్, రాఘవేంద్ర గార్డెన్‌లో ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్ అధికారులకు సలహాలు, సూచనలు చేశారు. అనంతరం కోస్గి మున్సిపాలిటిలో హెలిప్యాడ్ ప్రాంతాన్ని ఉన్నతాధికారులతో కలిసి కలెక్టర్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సీఎం రేవంత్‌రెడ్డి సోదరుడు, కాంగ్రెస్ పార్టీ కొడంగల్ నియోజకవర్గ ఇంచార్జ్ తిరుపతిరెడ్డి, కొడంగల్ ఏరియా డెవలప్ మెంట్ ఆథారిటీ ప్రత్యేక అధికారి కుంచారం వెంకట్‌రెడ్డి, తాండూర్ ఆర్డీవో శ్రీనివాసరావు, డీఆర్‌డీవో పీడీ క్రిష్ణన్, మున్సిపల్ కమీషనర్ ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నందారం ప్రశాంత్, రెవెన్యూ, పంచాయతీ తదితర శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



# గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి

### - ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి - పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన



మంచాల, మేజర్ న్యూస్ (జనవరి 30) : గ్రామాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని లింగంపల్లిలో రూ. 20 లక్షల వ్యయంతో సీసీ రోడ్డు నిర్మాణం, రూ. 9లక్షల వ్యయంతో నిర్మించిన అండర్ డ్రైనేజీ, బండలేమూర్ గ్రామంలో రూ. 15లక్షల వ్యయంతో కమ్యూనిటీ హాల్ భవనం, రూ. 10లక్షల వ్యయంతో సీసీ రోడ్ల నిర్మాణం, అజ్జినా తండాలో రూ. 4లక్షల వ్యయంతో సీసీ రోడ్డు నిర్మాణ పనులను ఎంపీపీ నర్మద, జడ్పిటిసి మర్రి నిత్యతో కలిసి ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి మాట్లాడుతూ దేశానికి పల్లెలే పట్టుగొమ్మలన్న మహాత్ముడి కలలను సీఎం రేవంత్ రెడ్డి నిజం చేస్తున్నారని తెలిపారు. మిగతా 2లో

## జలశక్తి అభియాన్ ద్వారా నీటి నిల్వ

### అదనపు కలెక్టర్ ప్రతిమాసింగ్



రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్(జనవరి 30): జలశక్తి అభియాన్ ద్వారా నీటిని నిల్వ ఉంచే ప్రయత్నంలో ఉన్నామని రంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమాసింగ్ అన్నారు. మంగళవారం రంగారెడ్డి జిల్లా సందర్శనకు వచ్చిన జలశక్తి అభియాన్ కేంద్ర నోడల్ బృంద సభ్యులు అంకిత్ మిశ్రా, డిప్యూటీ సెక్రటరీ, అంకిత్ విశ్వకర్మ, సైంటిస్ట్‌కు జిల్లా యంత్రాంగం తరపున అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్ జిల్లాకు ఆహ్వానించారు. గ్రమీణ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన సమావేశంలో అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్ పాల్గొన్నారు. జలశక్తి అభియాన్ ద్వారా రంగారెడ్డి జిల్లాలో చేపట్టిన పనులను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి ప్రభాకర్ జలశక్తి అభియాన్ బృందానికి వివరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ మిగతా 2లో

## దేశం కోసం ప్రాణాలర్పించిన వారి త్యాగాలను గుర్తించాలి

**మొదటిపేజీ తరువాయి...** అన్ని శాఖల అధికారులు, ఉద్యోగులు పాల్గొని స్వాతంత్రోద్యమ అమరులకు శ్రద్ధాంజలి ఘటించారు. అమరుల ఆశయాలను ముందుకు తీసుకెళ్తామనే ధృడ సంకల్పంతో, వారి ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలర్పించి అమరులైన అమర వీరుల స్మృత్యర్థం ప్రతి సంవత్సరం జనవరి 30 న అమర వీరుల సంస్మరణ దినోత్సం సందర్భంగా 2 నిమిషాలు మౌనం పాటించడం జరుగుతుందని అన్నారు. భారత స్వతంత్ర పోరాటంలో ఎందరో మహనీయులు తమ ప్రాణాలను ఫణంగా పెట్టి త్యాగం చేసి అమరులుగా నిలిచారని, వారి త్యాగాల ఫలితాలను నేడు మనం అనుభవిస్తున్నామని అన్నారు. వారి పోరాట స్ఫూర్తిని భావితరాలకు తెలియ జేయడం మన బాధ్యత అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్, రెవెన్యూ అధికారి సంగీత కలెక్టరేట్ సిబ్బంది, అన్ని శాఖల జిల్లా అధికారులు వారి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జలశక్తి అభియాన్ ద్వారా నీటి నిల్వ

**మొదటిపేజీ తరువాయి...** జిల్లాలో జలశక్తి అభియాన్ ద్వారా నీటిని నిల్వ ఉంచే ప్రయత్నంలో ఇంకుడు గుంతలు, కమ్యూనిటీ ఇంకుడు గుంతలు, బోరు బావులు, చెరువుల, చెక్ డ్యామ్ ల నిర్మాణం చేసుకుని నీటి ఒడిసి పట్టి జిల్లాలో వరి పంటలు, పండ్లు, పువ్వులు సాగు చేయుచున్న విధానము బృందానికి వివరించారు. జిల్లాలో తాగునీటి, సాగు నీటికి ఎలాంటి ఇబ్బందులూ లేకుండా ఉందని తెలిపారు. జిల్లాలో 558 గ్రామ పంచాయలు ఉన్నాయని అన్నారు. జలశక్తి అభియాన్ ద్వారా రంగారెడ్డి జిల్లాలో చేపట్టిన పనులను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి ప్రభాకర్ జలశక్తి అభియాన్ బృందానికి వివరించారు.

## గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి

**మొదటిపేజీ తరువాయి...** తెలంగాణ ప్రజలకు ఇచ్చిన హామీలను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో తప్పకుండా ఇస్తామని, గత ప్రభుత్వం చేసిన తప్పిదాలను కాంగ్రెస్ ప్రభుత్వం ఎట్టి పరిస్థితుల్లో వదిలిపెట్టేది లేదని అన్నారు. ఫిబ్రవరి నెలలో మహిళలకు రూ. 500 కే గ్యాస్ పంపిణీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టనున్నట్లు తెలిపారు. దీంతోపాటు 200 యూనిట్ల లోపు వినియోగించుకునే కుటుంబాలకు ఉచిత కరెంటు పథకాన్ని అమలు చేయనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో శ్రీనివాస్, తహసల్దార్ ఎంవి ప్రసాద్, డిఈ అబ్బాస్, సర్పంచ్‌లు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి, పెర్క వినోద మూర్తి, మంగ శ్రీనివాస్, ఎంపిటిసిలు పల్లాటి జయానందం, మధుసూదన్ రెడ్డి, ఎడ్మ నరేందర్ రెడ్డి, కావలి శ్రీనివాస్, పరంగా, ఎంపీవో తేజ్‌సింగ్, సీఐ బాబ్యా నాయక్, మాజీ ఎంపీపీ గుండెమోని జయమ్మ మల్లేష్ తదితరులు ఉన్నారు.

## కేశంపేట్ పోలీస్ సబ్ ఇన్స్‌పెక్టర్‌గా కుప్పగిరి లింగం



కేశంపేట్, మేజర్ న్యూస్ (జనవరి 30): కేశంపేట ఎస్సై గా కుప్పగిరి లింగం నూతన ఎస్సై గా సైబరాబాద్ సీపీ నియమించారు. అత్తాపూర్ పోలీస్ స్టేషన్లలో విధులు నిర్వహిస్తున్న లింగం ను బదిలీపై కేశంపేట పోలీస్ స్టేషన్ పంపించారు. లింగం గతంలో చౌదరి గూడ పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహించారు. లింగం బుధవారం విధులలో చేరే అవకా శాలున్నాయి.

## నేడు కురిమిద్దకు ఎమ్మెల్యే మల్‌రెడ్డి రాక

**- సకాలంలో అధికారులు.. ప్రజలు పాల్గొనాలి : ఎంపీడీవో విజయలక్ష్మి**

యాచారం మేజర్ న్యూస్ ( జనవరి 30): యాచారం మండల పరిధిలో కురుమిద్ద గ్రామానికి ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగాడ్డి పలు అభివృాఎద్ధి పనులను ప్రారంభిస్తున్నట్లు యాచారం ఎంపీడీవో విజయలక్ష్మి ఒక ప్రకటనలో తెలిపారు. మంగళవారం అనంతరం ఆమె మాట్లాడుతూ ప్రజా ప్రతినిధులు. అధికారులు మధ్యాహ్నం 2:00 గంట లకు హాజరుకావాలని పిలువునిచ్చారు. ఎవరైనా నిర్లక్ష్యం వహిస్తే తగు చర్యలు ఉంటాయని హెచ్చరిక జారీ చేశారు.



## ప్రాథమిక ఆరోగ్య ప్రభుత్వ ఆసుపత్రిలో కుష్టు వ్యాధి పై అవగాహన



**- కుష్టు వ్యాధికి ప్రభుత్వ ఆసుపత్రిలో ఉచితంగా మందుల పంపిణీ**

**- రోగులందరూ సద్వినియోగం చేసుకోవాలి**

**- మండల వైద్యాధికారి రాజ్యలక్ష్మి**

యాచారం మేజర్ న్యూస్ ( జనవరి 30): యాచారం ప్రాథమిక ప్రభుత్వ ఆసుపత్రిలో మహాత్మా గాంధీజీ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మంగళవారం మండల వైద్యాధికారి ఆధ్వర్యంలో కుష్టు వ్యాధిపై రోగులకు అవగాహన కల్పించారు. కుటుంబంలో కానీ. పొరుగువారిలో కమ్యూనిటీలో ఎవరికైనా స్పర్శ లేని ఎర్రని రాగి రంగు. గోధుమ రంగు. మచ్చలు కాలు చేతులు తిమ్మిర్లు మొద్దు బారి ఉన్నచో వ్యాధిగా అనుమానించాలని ఆమె తెలిపారు. ఆరోగ్య కార్యకర్తను వెంటనే సంప్రదించాలని సూచించారు. ఒకవేళ కుష్టువ్యాధిగా నిర్ధారణ అయితే బహుళ ఔషధ చికిత్సృా తో పూర్తిగా నయం అవుతాయి. ప్రాథమిక ఆసుపత్రిలో మందులు ఉచితంగా ఇవ్వడం జరుగుతుందన్నారు. క్రమంగా తప్పకుండా మందులు వాడితే అంగవైకల్యం రాకుండా ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హెచ్ ఈ ఓ ఆనంద్. డిఇఓ వెంకటేష్. స్టాఫ్ నర్స్. సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జీఓ 55ను తక్షణమే రద్దు చేయాలి

**- వ్యవసాయ, ఉద్యాన విశ్వవిద్యాలయాల భూముల జోలికొస్తే ఊరుకోం - నూతన హైకోర్టు నిర్మాణానికి ఇతర ప్రభుత్వ భూములు కేటాయించాలి - ఎస్ఎఫ్ఐ రంగారెడ్డి జిల్లా కమిటీ సభ్యులు ఏర్పుల తరంగ్**

ఇబ్రహీంపట్నం,మేజర్ న్యూస్ (జనవరి 30):రాజేంద్రనగర్ లోని వ్యవసాయ, హార్టికల్చర్ యూనివర్సిటీలలో 100 ఎకరాల భూమిని నూతన హైకోర్టు నిర్మాణానికి కేటాయిస్తూ విడుదల చేసిన జీవో నెంబర్ 55 ను వెంటనే రద్దు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వ్యవసాయ, హార్టికల్చర్ యూనివర్సిటీల లోని భూములను హైకోర్టు నిర్మాణానికి కేటాయించడం ద్వారా యూనివర్సిటీలో జీవ వైవిధ్యం దెబ్బతినే ప్రమాదం ఉందని, అక్కడ అనేక అంతరించే పక్షి జాతులు, జంతు జాతులు, మొక్కలు ఉన్నాయనీ ఆయా జీవజాలం మనుగడ భవిష్యత్తులో ప్రశ్నార్ధకం కానుందని అన్నారు. వ్యవసాయ యూనివర్సిటీలో సంవర్ధక, ఉద్యాన, వ్యవసాయ, పట్టు పరిశ్రమ రంగాలలో పరిశోధనలు జరుగుతున్నాయని, బయోడైవర్సిటీ ప్లాంట్ కొనసాగుతుందని, అటువంటి భూమిని ఇతర కట్టడాలకు కేటాయించడం దుర్మార్గమను పేర్కొన్నారు. వ్యవసాయ కళాశాల భూములను ప్రభుత్వం లాక్కుంటే భవిష్యత్తులో వ్యవసాయ, హార్టికల్చర్ విద్యార్థులు పరిశోధనలు ఎక్కడ చేయాలని ప్రశ్నించారు. హైదరాబాద్ చుట్టుపక్కల వేలాది ఎకరాల ప్రభుత్వ భూములు రియల్ ఎస్టేట్ వ్యాపారుల



చేతుల్లో ఉన్నాయని వాటిని లాక్కొని హైకోర్టు నిర్మాణం చేపట్టాలని కోరారు .ఈ కార్యక్రమంలో మంచాల మండలం కార్యదర్శి రాకేష్, సైదుల్ ,రాకేష్, రాజేష్ ,శివ ,హరినాథ్ తదితరులు పాల్గొన్నారు.

## యాచారం మండల కేంద్రంలో ఘనంగా మహాత్మా గాంధీ వర్ధంతి వేడుకలు

**-స్వాతంత్ర ఉద్యమంలో ఆయనది కీలకమైన పాత్ర -సత్యం . అహింస అనే నినాదం -విషం శెట్టి సంతోష్ గుప్తా**



యాచారం మేజర్ న్యూస్ ( జనవరి 30): యాచారం మండల కేంద్రంలో ఘనంగా మహాత్మా గాంధీ వర్ధంతి వేడుకలు ఆర్యవైశ్య సంఘం జిల్లా నాయకులు విశ్వం శట్టి సంతోష్ గుప్త ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. మంగళవారం అనంతరం ప్రభుత్వ ఆసుపత్రి ప్రక్కన గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. 1920 సం. నుండి 1947 వరకు స్వాతంత్ర ఉద్యమంలో నాయకత్వం కీలకమైనదని గుర్తు చేశారు. ఆయన సేవలు మరువలేవని గుర్తు చేసుకున్నారు. సత్యం అహింస అనే నినాదాలతో ఉద్యమాన్ని కొనసాగించారు. దేశంలో కార్మికులు. కర్షకులు. ఉద్యోగస్తులు. రైతులు ప్రతి ఒక్కరూ స్వాతంత్రం ఉద్యమంలో పాల్గొన్నారు. దేశానికి స్వాతంత్రం తెచ్చిన గాంధీని ఆర్ఎస్ఎస్ నాదరాము గాడ్సే గాంధీని హత్య చేయడం భారతీయులందరూ జీవించుకోలేకపోయారు . గాంధీ మరణించిన ఎన్ని సంవత్సరాలు అయినా భారతీయులందరూ ఎప్పుడు జీవిస్తూనే ఉంటాడు. ఆయన వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్య వైశ్య సంఘం సభ్యులు మురళీకృాఎష్ణ. తడకమళ్ళ లక్ష్మణ్ గుప్తా గుద్దేటి ప్రవీణ్ గుప్త. సోమ విష్ణుమూర్తి .విషం శెట్టి కిరణ్ గుప్తా. నరేష్ గుప్తా. నాల రాము గుప్త. సాయి గుప్తా .పాండు .శ్రావణ్ జమీర్ లక్ష్మారెడ్డి. తదితరులు పాల్గొన్నారు.

## సంవత్సరం కూతురుతో తల్లి అదృశ్యం

జల్ పల్లి, మేజర్ న్యూస్ (జనవరి30):సంవత్సరం కూతురితో ఓ తల్లి అదృష్టమైన సంఘటన పహాడీ షరీఫ్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం.కిషన్ ఆర్య, అతని భార్య పాయల్ తో కలిసి బాలాపూర్ మండల్ జల్ పల్లి గ్రామం రిలయన్స్ కాలనీలో నివాసం ఉంటున్నారు. ఈ నెల 29న ఉదయం 9:గంటలకు కిషన్ డ్యూటీకి వెళ్ళాడు. ఆ సమయంలో అతని భార్య పాయ ల్ మరియు అతని కుమార్తెలు ఇంట్లో ఉన్నారు. డ్యూటీ పూర్తయిన తర్వాత 7:గంటలకు కిషన్ ఇంటికి వచ్చాడు. ఆ సమయంలో అతని భార్య పాయల్ 25 సంవత్సరాలు చిన్న కుమార్తె కార్తిక ఇంట్లో కనిపించలేదు. అతను తన మిగిలిన ఇద్దరు కుమార్తెలను అడగగా,అతని భార్య చిన్న కుమార్తె బయటకు వెళ్లారని అన్నారు. కిషన్ తన భార్యకు ఫోన్ చేయగా ఫోన్ స్విచ్ ఆఫ్ అని ఉంది. దానిపై చుట్టుపక్కల ప్రాంతాలలో బంధువుల వద్ద వెతికిన ఫలించలేదు. కావున తగు చర్యలు తీసుకోవాలని కిషన్ పహాడీ షరీఫ్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.





# బీఆర్ఎస్ కార్యకర్తలందరికీ కృతజ్ఞతలు : ఎమ్మెల్యే మల్లారెడ్డి



షామిర్ పేట, మేజర్ న్యూస్(జనవరి,30):మేడ్చల్ నియోజకవర్గం బీఆర్ఎస్ విజయకేతనం ఎగురవేసిన సందర్భంగా కార్యకర్తలకు మాజీ మంత్రి మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. శామీర్ పేట మండలం అలియాబాద్ చౌరస్తాలో సీఎంఆర్ కన్వెన్షన్ లో జరిగిన కృతజ్ఞత సభ కార్యక్రమంలో మాజీ మంత్రివర్యులు, ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి తో కలిసి మల్లారెడ్డి పాల్గొనడం జరిగింది. కార్యక్రమంలో మేడ్చల్ నియోజకవర్గ బి ఆర్ ఎస్ పార్టీ ఇంచార్జ్ మహేందర్ రెడ్డి, రాష్ట్ర బి ఆర్ ఎస్ పార్టీ యువనాయ కులు డాక్టర్: భద్ర రెడ్డి, మున్సిపాలిటీ చైర్మన్ రాజేశ్వర్ రావు,డీసీఎంఎస్ వైస్ చైర్మన్ మధుకర్ రెడ్డి,ఎంపీపీలు ఎల్లుబాయి బాబు, హారిక మురళి గౌడ్,జడ్పీటీసీ అనిత లాలయ్య, మండల పార్టీ అధ్యక్షులు సుదర్శన్, మల్లేష్ గౌడ్, మున్సిపాలిటీ పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, ముడుచింతలపల్లి, శామీర్పేట్ మండలం తుంకుంట మున్సిపాలిటీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## అంబేద్కర్ భవనంపై స్థలం కేటాయించండి

**జెడ్పీ చైర్మన్ మల్లిపెద్ది శరత్ చంద్రా రెడ్డి, మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డిలకు వినతిపత్రం అందజేసిన కీసర మండల అంబేద్కర్ సంఘం**



కీసర,మేజర్ న్యూస్: భారత రాజ్యాంగ నిర్మాత డా.బాబాసాహెబ్ అంబేద్కర్ భవనంకు స్థలం కేటాయించాలని కీసర మండల అంబేద్కర్ సంఘం కోరుతున్నారు. మంగళవారం మండల అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు కొమ్ము సుదర్శన్, ప్రధాన కార్యదర్శి తుడుం శ్రీనివాస్ ఆధ్వర్యంలో సంఘం సభ్యులు జెడ్పి చైర్మన్ మల్లిపెద్ది శరత్ చంద్రా రెడ్డి, మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి లకు స్థలం కేటాయింపజేయాలంటు వినతిపత్రం అందజేశారు. దీనిపై సానుకూలంగా స్పందించిన వారు కలెక్టర్, ఆర్డీవోలతో చర్చిస్తామని అనువైన స్థలం ఇస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో గరుగుల మల్లేష్, మంచాల ప్రవీణ్ కుమార్, కీసర గుట్ట ట్రస్ట్ బోర్డ్ మెంబర్ సీలం శ్రీనివాస్, చినింగని భూపాల్, చినింగని మల్లేష్, చొక్కపురం శ్రీరాములు, మండల అంబేద్కర్ సంఘం ఉపాధ్యక్షులు: బక్కాని కుమార్, పారునంది వేణుగోపాల్ సంయుక్త కార్యదర్శిలు: కంచెమిది సంతోష్, మొరుగు నవీన్, బత్తుల ఆంజనేయులు, దాయార ఐలయ్య, గంగి సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ పాఠశాలలో మౌలిక సదుపాయాల కల్పనకు పూర్వ విద్యార్థులు చేయుతనివ్వాలి

**: జిల్లా పరిషత్ చైర్మన్ మలిపెద్ది శరత్ చంద్రారెడ్డి**



చౌదరి గూడలో అదనపు గదులు ప్రారంభించిన జిల్లా పరిషత్ చైర్మన్ శరత్ చంద్రారెడ్డి.

ఘట్కేసర్/ఘట్కేసర్ రూరల్, మేజర్ న్యూస్( జనవరి 30) : ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య అందుతుందని, పాఠశాల అభివృద్ధికి పూర్వ విద్యార్థులు చేయుతనివ్వాలని జిల్లా పరిషత్ చైర్మన్ మలిపెద్ది శరత్ చంద్రారెడ్డి అన్నారు. ఘట్కేసర్ మండలం చౌదరిగూడ, కొర్రెముల ప్రాథమిక పాఠశాలలోసిఎఫ్ సి/ఎస్ఎఫ్సి నిధులతో నిర్మించిన అదనపు తరగతి గదులను మంగళవారం ఎంపిపి ఏనుగు సుదర్శన్ రెడ్డితో కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలలో మౌలిక సదుపాయాల కల్పనకు తమవంతు సహకారం అందిస్తామని, రాజకీయాలకు అతీతంగా మండలంలోని ప్రభుత్వ పాఠశాలల విద్యా ప్రమాణాలు మెరుగు పర్చేవిధంగా కృషి చేయాల్సిన అవసరం ఎంతైన ఉందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ అరుణ, సర్పంచ్ భైరు రమాదేవి రాములు గౌడ్, ఓరుగంటి వెంకటేష్ గౌడ్, ఎంపిటీసిలు నీరుడి రామారావు, పులకంటి బాస్కర్ రెడ్డి, రెండు గ్రామాల వార్డు సభ్యులు, నాయకులు కార్యకర్తలు, ఉపాధ్యా యులు, పాల్గొన్నారు.



కోర్రేములలో అదనపు గదులు ప్రారంభించిన జిల్లా పరిషత్ చైర్మన్ శరత్ చంద్రారెడ్డి.

## స్వాతంత్ర్యం కోసం సర్వం త్యాగం చేసిన మహనీయులు

**స్వాతంత్ర్యోద్యమ అమరులకు శ్రద్ధాంజలి**



మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్ (జనవరి,30): దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలర్పించిన త్యాగధనులను స్మరించుకుంటూ జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో ఘన నివాళులర్పించారు. జాతిపిత మహాత్మాగాంధీ వర్ధంతిని పురస్కరించుకుని సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో మంగళవారం జిల్లా రెవెన్యూ అధికారి హరిప్రియ, నేతృత్వంలో సంస్మరణ దినోత్సవం నిర్వహించారు.ఈ సందర్భముగా అన్ని శాఖల అధికారులు, ఉద్యోగులు పాల్గొని స్వాతంత్రోద్యమ అమరులకు శ్రద్ధాంజలి ఘటించారు. అమరుల ఆశయాలను ముందుకు తీసుకెళ్తామనే ధృడ సంకల్పంతో, వారి ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ రెండు నిమిషాలు మౌనం పాటించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది , తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ రామలింగేశ్వర జూనియర్ మరియు డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ ఆలూరి కామేశ్వరికి డాక్టరేట్ ప్రధానం



కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (జనవరి 30)ః కుల్కచర్ల లోని శ్రీ రామలింగేశ్వర జూనియర్, డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపల్గా పని చేస్తున్న హైదరాబాద్ కు చెందిన శ్రీమతి ఆలూరి కామేశ్వరికి ఉస్మానియా యూనివర్సిటీ హిందీ విభాగం నుంచి డాక్టరేట్ లభించింది. హిందీ విభాగ బోర్డు ఆఫ్ స్టడీస్ చైర్మన్ డాక్టర్ సంగీతా వ్యాస్ పర్యవేక్షణలో కృష్ణా సోబతి ఔర్ మమతా కాలియా కీ కహానీ యోంమే చిత్రిత్ నారీ జీవన్ అనే అంశంపై పరిశోధన చేశారు.ఉన్నత విద్య డిగ్రీ ,పి.జి,ఎం.ఫిల్ ,పి.హెచ్.డి ఉస్మానియా యూనివర్సిటీ నుంచి పూర్తి చేశారు. దీంతో డాక్టరేట్ లభించడంతో కళాశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు అభినందనలు తెలిపారు.

## స్వాతంత్ర సమరయోదులను స్మరిస్తూ, వారి త్యాగాలను బావితరాలకు తెలపాలి

- జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యానాయక్
- కలెక్టరేట్లో గాంధీ వర్దంతి సందర్భంగా మౌనం పాటించిన అధికారులు



కలెక్టరేట్లో గాంధీ వర్దంతి సందర్భంగా మౌనం పాటించి నివాళులర్పిస్తున్న అధికారులు.

వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్న్యూస్(జనవరి30)ః భారత స్వతంత్ర పోరాటంలో ఎందరో మహానీయులు తమ ప్రాణాలను అర్పించి అమరులుగా నిలిచారని, వారి త్యాగాలను గుర్తు చేసుకుంటూ,బావితరాలకు తెలియపర చాల్సిన బాధ్యత మనందరిపై ఉందని జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ అన్నారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా అమరులను స్మరిస్తూ రెండు నిమిషాల మౌనాన్ని పాటించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, కలెక్టర్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## పాన్ షాపులను తనిఖీ చేసిన పోలీసులు

- హుక్కకు వినియోగించే సామాగ్రి స్వాదీనం
- పాన్షాపులు,దుకాణాల్లో నిషేదిత పదార్థాలు అమ్మితే కఠిన చర్యలు
- వికారాబాద్ సీఐ టి.శ్రీను



వికారాబాద్లో పాన్షాపులో తనిఖీ చేస్తున్న పోలీసులు.

వికారాబాద్,మేజర్ న్యూస్ (జనవరి30)ః వికారాబాద్ సిఐ టంగుటూరి శ్రీను తన సిబ్బంది తో కలిసి మంగళవారం మధ్యాహ్నం వికారాబాద్ పట్టణ ంలో గల పలు పాన్ షాపులు, దుకాణాలలో ఆకస్మి కంగా తనిఖీలు చేపట్టారు. వికారాబాద్ పట్టణ ంలో గల పాన్ షాప్ యజమానులైన సయ్యద్ మహబూబ్, షఫీ ఉల్లాలు వారి పాన్ షాప్ లలో నిషేధిత గుట్కా, మత్తు పదార్థాలు తాగుటకు ఉపయోగించే ఎంసి, ఒఆర్సి పేపర్లు, నిషేధిత సిగరెట్లు లభించాయి. వీరిపై కేసు నమోదు చేసినట్లు సిఐ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాటాడుతూ....వికారాబాద్ పట్టణంలో ఎవరైనా పాన్ షాపులు, దుకాణపు యజమానులు హుక్క పరికరాలు గాని, ఎంసీ పేపర్లు గానీ, మత్తు పదార్థాలు త్రాగుటకు ఉపయోగించే సిగరెట్లు గాని హుక్క పరికరాలు గాని ఏ ఇతర సంబంధిత పరికరాలు అమ్మిన వాడిన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## పరిసరాల పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇవ్వాలి

**పంచాయితీ కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి**



కాలువలను శుభ్రం చేయిస్తున్న పంచాయతీ కార్యదర్శి.

కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (జనవరి 30)ఃప్రతి ఒక్కరూ పరిసరాల పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని కుల్కచర్ల పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మంగళవారం కుల్కచర్ల మండల కేంద్రంలోని ప్రధాన చౌరస్తాలోని సైడ్ కాలువలో పంచాయతీ కార్మికుల చేత శుభ్రం చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... సీజనల్ వ్యాధులు ప్రబలకుండా పారిశుద్ధ పనులు చేపడుతున్నట్లు తెలిపారు. ప్రతి ఇంటి వద్ద పారిశుద్ధ్య పనులు ఎప్పటికప్పుడు చేపట్టాలని ఇంటి చుట్టు శుభ్రంగా ఉంటేనే మనం మంచి ఆరోగ్యంగా ఉంటామని అని సూచించారు. ఇంట్లో నీటి నిల్వలు ఉంచకుండా చూడాలని అన్నారు. సైడ్ కాలువలు ఎప్పటికప్పుడు శుభ్రం చేసి బ్లీచింగ్ పౌడర్ ను చల్లించే విధంగా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది, పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు.

# మొక్కలతో పచ్చదనాన్ని పెంచండి..

**సబితా ఇంద్రారెడ్డి గ్రీన్ బడ్జెట్‌లో భాగంగా ప్రత్యేక ఆకర్షణ ఉండాలి**



బాలాపూర్ మేజర్ న్యూస్(జనవరి 30); మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని చందన చెరువు వద్ద విరివిగా మొక్కలు నాటి పచ్చదనాన్ని పెంపొందించాలని మాజీ మంత్రి మహేశ్వరం నియోజకవర్గ శాసనసభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి అధికారులను ఆదేశించారు. ఈ మేరకు మంగళవారం నాడు సమీపంలోని నర్సరీ ని పరిశీలించి పలు సూచనలు చేశారు. చెరువు కట్ట మీద తో పాటు ఐలాండ్ లాంటి తదితర ప్రాంతాలలో మొక్కలు నాటి సంరక్షించాలని మునిసిపల్ కార్పొరేషన్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. గ్రీన్ బడ్జెట్లో భాగంగా ప్రత్యేక ఆకర్షణగా నిలిచే చెట్లు ఉండేలా చూడాలని అధికారులకు సూచించారు. ఈ ఎమ్మెల్యే మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ దుర్గా దీప్ లాల్ చౌహాన్ డిప్యూటీ మేయర్ తీగల విక్రమ్ రెడ్డి పార్టీ అధ్యక్షులు కామేష్ రెడ్డి, కార్పొరేటర్లు లావణ్య బీరప్ప, కో ఆప్షన్ సభ్యులు టిఆర్ఎస్ నాయకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలంతా కులమతాలకు అతీతంగా పండుగలు జరుపుకోవాలి

## - కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి



మాడ్గుల, మేజర్‌న్యూస్ (జనవరి 30): కులమతాలకు అతీతంగా ప్రజలంతా పండుగలను జరుపుకొని మతసామరస్యాన్ని చాటాలని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి కోరారు. ఆర్కపల్లి గ్రామంలో ఉర్సు పండుగను ప్రతియేటా హిందు, ముస్లీం తేడా లేకుండా ప్రజలంతా కలిసిమెలిసి సోదరభావంతో జరుపుకోవడం అభినంధణీయమని ఆయన పేర్కొన్నారు. మాడ్గుల మండలం ఆర్కపల్లి గ్రామంలో కొనసాగుతున్న హజరత్ బిక్కన్ వలి సాహెబ్ ఉర్సు పండుగ ఉత్సవాలకు గ్రామ సర్పంచ్ ఏర్పుల జంగయ్య, మండల కాంగ్రెస్ అధ్యక్షులు భట్టు కిషన్‌రెడ్డి, జడ్‌పిటిసి గౌరవరం ప్రభాకర్‌రెడ్డి, ఎంపిపి గౌరవరం పద్మారెడ్డి, ఎంపిటిసిల ఫోరమ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్త పాండుగౌడ్, సుద్ధపల్లి సర్పంచ్ యాచారం వెంకటేశ్వర్లుగౌడ్, బ్రాహ్మణపల్లి సర్పంచ్ పులికంటి లక్ష్మయ్య, కలకొండ సర్పంచ్ గౌర్రె రవీందర్‌రెడ్డి, టిపిసిసి కార్యదర్శి సూధిని రాంరెడ్డి, కాంగ్రెస్ నేతలు సూధిని కొండల్‌రెడ్డి, సూధిని శ్రీనివాస్‌రెడ్డి, మాజీ సర్పంచ్‌లు కాట్ల యాదయ్యగౌడ్, గ్యార నర్సింహ్మ, ఆమనగంటి రాంరెడ్డి, మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ సిరుసవాడ శ్రీనివాస్‌ప్రజాపతి, ప్రధాన కార్యదర్శి గౌర్రె ఓంప్రకాష్‌రెడ్డి, మండల కాంగ్రెస్ కిసాన్‌సెల్ అధ్యక్షులు దండు శేఖర్‌గౌడ్, ఉపాధ్యక్షులు కనగంటి కొండల్‌రెడ్డి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు గాదెమోని దళపతిగౌడ్, మాజీ అధ్యక్షులు కల్లు తిరుపతిరెడ్డి తదితరులతో కలిసి మంగళవారం ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా నాయకులు, ప్రజాప్రతినిధులతో కలిసి ఆయన దర్గాలో ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. అనంతరం గ్రామ సర్పంచ్ ఏర్పుల జంగయ్య ఆధ్వర్యంలో ఉర్సు పండుగ నిర్వాహకులు ఎమ్మెల్యే, మండల కాంగ్రెస్ అధ్యక్షులు, ఎంపిపి , జడ్‌పిటిసి , కాంగ్రెస్ నేతలను శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఉర్సు ఉత్సవాల నిర్వాహకులు మహ్మద్ గోరేమియా, మహ్మద్ బాబుమియా, ఎస్.కె.షకీల్, ఎస్.కె జానీ, ఎస్.కె జమీల్ , ఎస్.కె. ఇబ్రహీం, షకీల్, వివిధ గ్రామాల కాంగ్రెస్, యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# మండల అభివృద్ధి కాంగ్రెస్ నాయకులకు కనిపించకపోవడం సిగ్గుచేటు

**-జడ్పీటీసీ బొక్క జంగారెడ్డి - వందల కోట్ల నిధులతో అభివృద్ధి పనులు**

**-అధికారుల వద్దకు వెళ్లి అడిగితే ఎన్ని నిధుల వచ్చాయో తెలుస్తుంది**



కందుకూరు, మేజర్‌న్యూస్ ( జనవరి 30): మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండలంలో జరిగిన అభివృద్ధి కాంగ్రెస్ పార్టీ నాయకులకు అభివృద్ధి కనిపించపోవడం సిగ్గుచేటని జడ్పీటీసీ బొక్క జంగారెడ్డి విమర్శించారు. మంగళవారం మీడియా సమావేశంలో మాట్లా డుతూ.... మాజీ మంత్రి, స్థానిక శాసన సభ్యురాలు సబితాఇంద్రారెడ్డి వందల కోట్ల నిధులతో మండలాన్ని అభివృద్ధి చేపట్టి మండలాన్ని అగ్రగామిగా నిలిపారన్నారు. అభివృద్ధిని చూసి ఓర్వలేక కాంగ్రెస్ నాయకులు సోషల్ మీడియాలో అభివృద్ధి జరగలేదని పెట్టడం సరైంది కాదన్నారు. మంత్రిగా మండలానికి లా కలాశాల, మెడికల్ కళాశాల, ఇంటర్, డిగ్రీ కళాశాలలు, గురుకుల కళాశాల, పాఠశాలలు తీసుకవచ్చారని పేర్కొన్నారు. గ్రామాలు నేడు సస్యశామలంగా కనిపిస్తున్నాయని అంటే సబితారెడ్డి ప్రత్యేక పట్టుదలతోనే సాధ్యమయిందన్నారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ పాలన సౌలభ్యం కోసం తండాలను, గూడాలను ప్రత్యేక గ్రామ పంచాయతీలు ఏర్పాటు చేసిన వాటిని అభివృద్ధి చేసి చూపరన్నారు. కాంగ్రెస్ నాయకుని తండాకు వెళ్లి చూస్తే తెలుస్తుందని అభివృద్ధి ఎలా ఉందని, ప్రత్యేక నిధులతో తండాలలో సీసీ రోడ్డు, మౌళిక వసతులు కల్పించారన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోనే ఉంది కదా అధికారుల వద్దకు వెళ్ళి సమాచారం తీసుకుని ఎన్ని నిధులు వచ్చాయో గుర్తించాలన్నారు. అధికారంలోకి వచ్చిన 50 రోజుల్లోనే బెదిరింపులకు పాల్పడుతున్న కాంగ్రెస్ పార్టీ నాయకులను ప్రజలు గమనిస్తున్నారని జంగారెడ్డి అన్నారు. మహేశ్వరం నియోజకవర్గంలో సబితారెడ్డి చేసిన అభివృద్ధి చూసి ప్రజలు పట్టం కట్టారని ఆ విషయం కాంగ్రెస్ నాయకులు గ్రహించాలని సూచించారు.

గండిపేట్, మేజర్‌న్యూస్ (జనవరి 30) :

మహాత్మాగాంధీ వర్ధంతిని పురస్కరించుకొని గాంధీభవన్‌లో ఆయన చిత్రపటానికి నివాళులర్పిస్తున్న బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షులు అంకం శ్రీనివాస్, సీనియర్ నాయకులు మేడ సుధాకర్‌లు



# పార్టీ కార్యకర్తలకు అండగా నిలబడుదాం

**మాజీ ఎమ్మెల్యే అంజయ్య**



కొందుర్గు, మేజర్ న్యూస్ ( జనవరి 30 ) : బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు అండగా నిలబడుదాం అని మాజీ ఎమ్మెల్యే అంజయ్య అన్నారు. మంగళవారం కొందుర్గు మండల పరిధిలోని పాత ఆగిర్యాల, ఆగిర్యాల లక్ష్మీదేవిపల్లి ,వెంకిర్యాల, తంగెళ్ళపల్లి, విశ్వనాథ్‌పూర్, గంగన్నగూడ, కొందుర్గు గ్రామాలలో మాజీ ఎమ్మెల్యే అంజయ్య, పార్టీ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... బిఆర్ఎస్ పార్టీ కోసం కష్టపడి పనిచేసిన ప్రతి ఒక్క కార్యకర్తలకు అండగా ఉంటానని అన్నారు. ఎన్నికల్లో గెలిసిన ఓడిన ప్రజలతోనే ఉంటానని అన్నారు. గ్రామీణ ప్రాంతాలలోని బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు ఎల్లప్పుడు అండగా ఉంటానని తెలిపారు. పార్టీ కార్యకర్తల బాగోగులు అడిగి తెలుసుకున్నారు.ఈ కార్ర్యమంలో శ్రీధర్‌రెడ్డి, వైస్ఎంపిపి రాజేష్‌పటేల్, వివిద గ్రామాల సర్పంచులు ఎంపిటిసిలు కార్యకర్తలు పాల్గోన్నారు.

# గంజాయి,డ్రగ్స్ ముత్తు పదార్ధాలకు దూరంగా ఉండాలి

**ప్రజలకు మహేశ్వరం డిసిపి సునీత రెడ్డి సూచన**



జల్ పల్లి, మేజర్ న్యూస్ (జనవరి30):గంజాయి,డ్రగ్స్ లాంటి మత్తుపదార్ధాలకు ప్రజలు దూరంగా ఉండాలని అన్నారు మహేశ్వరం డిసిపి సునీత రెడ్డి.బాలాపూర్ పోలీస్ స్టేషన్ పరిధి వాది ఇ సల్హిన్ వద్ద మంగళవారం మహేశ్వరం ఏసీపీ శ్రీనివాస్, బాలాపూర్ ఇన్స్పెక్టర్ వెంకట్ రెడ్డి తో కలిసి ఫుట్ పెట్రోలింగ్ నిర్వహించారు.ఈ సందర్భంగా డిసిపి మాట్లాడుతూ.బాలాపూర్, పహాడీ షరీఫ్ పరిధిలోనీ ప్రజలు గంజాయి,డ్రగ్స్ మత్తు పదార్ధాలకు దూరంగా ఉండాలని సూచించారు.మత్తు పదార్థాలు అమ్మిన కొన్న వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. స్థానిక ప్రజలు,దుకాణదారులు సీసీ కెమెరాలు అమర్చుకోవాలని సూచించారు.సైబర్ క్రైమ్ నేరాలపై ఎలాంటి సమాచారం ఉన్న డయల్ 100 కి ఫోన్ చేయాలని,లేదా స్థానిక పోలీస్ స్టేషన్ కు సమాచారం అందించాలని కోరారు.

# బీజేపీ కార్యవర్గ సమావేశం



గండిపేట్, మేజర్‌న్యూస్ (జనవరి 30) : పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ పార్టీ గెలుపుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకులు డాక్టర్ ప్రేమ్‌రాజ్ యాదవ్ అన్నారు. బీజేపీ పార్టీ నార్సింగి మున్సిపల్ అధ్యక్షుడు చిక్కిరి భిక్షపతి యాదవ్ అధ్యక్షతన కార్యవర్గ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో పార్లమెంట్ ఎన్నికల్లో గెలుపొందడానికి చేపట్టాల్సిన కార్యక్రమాలపై దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ప్రేమ్‌రాజ్‌యాదవ్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలను ప్రజలు నమ్మే పరిస్థితి లేదన్నారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్, బీఆర్ఎస్‌లు చేపడుతున్న ప్రజా వ్యతిరేక కార్యక్రమాలకు ప్రజలకు వివరించి భారీ మెజారిటీతో బీజేపీని గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ సెంట్రల్ జిల్లా ఇంచార్జ్ అంజన్ కుమార్‌గౌడ్, ఎమ్మెల్యే అభ్యర్థి తోకల శ్రీనివాస్‌రెడ్డి, రంగారెడ్డి జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షులు దుద్దాల లక్ష్మీనారాయణ, కౌన్సిలర్ ఆదిత్యరెడ్డి, రాజేంద్రనగర్ కన్వీనర్ మల్లేష్ యాదవ్, సహ కన్వీనర్ మహాలింగం గౌడ్, రంగారెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు మెండే నాగేష్, బాబురావు, ప్రభాకర్, బుచ్చిరెడ్డి, ప్రధాన కార్యదర్శి గోవింద్‌గారి శివరాజ్, ఉపాధ్యక్షులు దాసరి రాజు, నాగేష్, కిరణ్, యువమోర్చ అధ్యక్షులు కావలి సురేందర్, ఓబీసీ మోర్చా అధ్యక్షులు సొంటి చంద్రశేఖర్ అప్ప, ఎస్సీ మోర్చా అధ్యక్షులు మద్దూరి అనిల్‌కుమార్, భాస్కర్, రాజ్ కిరణ్, బూత్ అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నూతన బాధ్యతలు స్వీకరించిన సీఐ మక్బుల్ జానికి అభినందనలు




కందుకూరు, మేజర్‌న్యూస్ ( జనవరి 30): కందుకూరు సీఐగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఎండి.మక్బుల్ జానికి మంగళవారం కాంగ్రెస్ పార్టీ మండల కోఆర్డినేటర్ ఎండి. అఫ్జల్‌బేగ్, మండల సీనియర్ నాయకులు కె. రాణప్రతాప్‌రెడ్డి, గంగుల ప్రభాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి అభినంద నలు తెలిపారు. కార్యక్రమంలో కో ఆప్షన్ సభ్యులు సులేమాన్, అంజిరెడ్డి, బుక్క పాండురంగారెడ్డి, వరికుప్పల బాబు, కె.సురేందర్, ఖాజా మొయినుద్దీన్, లక్ష్మణ్, ఒర్పు వెంకటేష్, కృష్ణ, గణేష్, బాలకృష్ణ, జగన్, దేవందర్ రెడ్డి, శ్రీను, నర్సింహ, సాయిలు,శ్రీకాంత్, విజయ్ కుమార్, ప్రశాంత్, వెంకట్‌రెడ్డి, శేఖర్‌రెడ్డి, వెంకటేష్, శ్రీశైలం, రాఘవేందర్, జగదీష్, ప్రభు, నవీన్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఎంచుకొని విద్యను అభ్యసించాలి

● ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి ● ముజాహిద్ పూర్ పాఠశాలలో విద్యార్థులకు అవగాహన సదస్సు



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి.

కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (జనవరి 30):విద్యార్థులు లక్ష్యాన్ని ఎంచుకొని విద్యను అభ్యసించాలని దాంతో ఉన్నత శిఖరాలకు ఎదుగుతారని ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి అన్నారు. మంగళవారం కుల్కచర్ల మండల పరిధిలోని ముజాహిద్ పూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పూడూరు మండలం రాకంచెర్ల గ్రామ సర్పంచ్ పెంటయ్య ఆధ్వర్యంలో స్పీకర్ సేవాక్ కుమార్ విద్యార్థులకు అవగాహన సదస్సు కార్యక్రమం నిర్వహించారు. దీనిలో భాగంగా విద్యార్థులు సమాజంలో ఎలా ఉండాలి, తోటి వారితో తల్లిదండ్రులతో ఉపాధ్యాయులతో ఏ విధంగా మెలగాలో వివరించడం జరిగింది. అనంతరం ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ... ఇలాంటి అవగాహన కార్యక్రమాలు రాకంచెర్ల సర్పంచ్ పెంటయ్య ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. విద్యార్థులు చిన్నప్పటి నుండే మంచి అలవాట్లను అలవర్చుకోవడం ద్వారా భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు చేరుకోగలుగుతారని చెప్పారు. విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉండి క్రమశిక్షణతో చదివి ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లక్ష్మి ఆనంద్, ఉప సర్పంచ్ చంద్రభూపాల్ రావు,డిసిసి ఉపాధ్యక్షులు భీంరెడ్డి, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు బిఎస్ ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శి గోపాల్ నాయక్, సీనియర్ నాయకులు కనకం మొగులయ్య, కుల్కచర్ల ఎంపిటిసి ఆనందం, మండల విద్యాధికారి హబీబ్ అహ్మద్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రాములు, స్థానిక నాయకులు కండక్టర్ చంద్రయ్య, భీమయ్య, సోమలింగం, పులింగ చిన్న వెంకటేష్, పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.



# వికారాబాద్ ఎక్సైజ్ టాస్క్ ఫోర్స్ ఎస్ఐ కోటేశ్వరరావు రంగారెడ్డి డిసికి అటాచ్

● ఉన్నతాధికారులకు సమాచారం ఇవ్వకుండా తనిఖీ పేరుతో రిసార్ట్‌కు వెళ్లి గెస్ట్‌లతో దురుసుగా ప్రవర్తించిన ఎస్ఐ కోటేశ్వర్‌రావు ● ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసిన గెస్ట్‌లు ● ఎస్ఐ కోటేశ్వరరావు రంగారెడ్డి డిసికి అటాచ్ చేసిన కమిషనర్ శ్రీధర్

వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్‌న్యూస్(జనవరి30):వికారాబాద్ మండలం గోధంగూడ గ్రామ సమీపంలో గల వీచిక రిసార్ట్‌కు ఉన్నతాధికారులకు సమాచారం ఇవ్వకుండా తనిఖీల పేరుతో వెళ్లిన వికారాబాద్ జిల్లా ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ టాస్క్ ఫోర్స్ ఎస్ఐ కోటేశ్వరావును రంగారెడ్డి డిసికి అటాచ్ చేస్తూ ప్రొహిభిషన్ మరియు ఎక్సైజ్ కమిషనర్ ఈ.శ్రీధర్ ఉత్తర్వులు జారీ చేశారు.ఎక్సైజ్ ఎస్ఐ కోటేశ్వర్‌రావు జనవరి 26వ తేదీన విచిక రిసార్ట్‌లోకి



తనిఖీల పేరుతో అక్కడ స్టే చేసిన హైదరాబాద్ నుంచి వచ్చిన గెస్ట్‌ల రూమ్‌లోకి వెళ్లి వారిపై దురుసుగా ప్రవర్తించినట్లు ఆరోపణలు వచ్చాయి.దీంతో గెస్ట్‌లు ఎస్ఐ కోటేశ్వర్ రావుపై ఎక్సైజ్ ఉన్నతధికారులకు ఫిర్యాదు చేశారు.దీంతో అతనిపై చర్యలు తీసుకున్నారు. రిసార్ట్‌కు వచ్చిన వారు ఎక్సైజ్ శాఖ ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయడం వల్లనే కోటేశ్వరరావును విచారణలో భాగంగా డిసి కార్యాలయానికి అటాచ్ చేసినట్లు వికారాబాద్ జిల్లా ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ సూపరింటెండెంట్ నవీన్ చంద్ర మంగళవారం విలేకరులతో తెలిపారు. రిసార్ట్లో డ్రగ్స్ తనిఖీ చేసే ముందు ఉన్నతాధికారులకు సమాచారం ఇవ్వకపోవడం వలన డిపార్‌మెంటల్ ఎంక్వయిరీలో భాగంగా ఎస్సై కోటేశ్వరరావును ఉన్నతాధికారులు అటాచ్ చేసినట్లు ఆయన స్పష్టం చేశారు.

# గ్రామ పంచాయతీ పాలకవర్గం పదవి విరమణ కార్యక్రమం

★ సర్పంచ్ పనితీరు బేష్
★ జడ్పీ వైస్ చైర్మన్ బి విజయ్ కుమార్



మోమిన్‌పేట్, మేజర్ న్యూస్ (జనవరి 30): మోమిన్పేట్ గ్రామపంచాయతీ గ్రామం అభివృద్ధిలో వారి కృషి అమోఘమని జడ్పీ వైస్ చైర్మన్ బి విజయకుమార్ ఎంపీపీ వసంత వెంకట్ ఎంపీడీవో శైలజ రెడ్డి తో కలిసి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ఏజేఆర్ ఫంక్షన్ హాల్‌లో స్థానిక సర్పంచ్ అంగెరీ శ్రీనివాస్ రెడ్డి గ్రామపంచాయతీ పాలకవర్గం పదవి విరమణ కార్యక్రమం నిర్వహించారు. సర్పంచ్ అంగెరీ శ్రీనివాస్ రెడ్డికి బెల్లం ఉండలతో తులాభారం చేసి సన్మానించారు. మరియు గ్రామపంచాయతీ ఉప సర్పంచ్ నరేస్ మరియుపాలకవర్గాన్ని కూడా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చాలామంది సర్పంచులు అప్పులు చేసి అభివృద్ధి చేశారు. సర్పంచులు చేసిన పనులకు ఎంబిలు చేసే బాధ్యత అధికారులదే అన్నారు. బిల్లులు చెల్లింపు పై ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామన్నారు. ఐదేళ్ల పదవి కాలంలో గ్రామాల అభివృద్ధికి సర్పంచులు చేసిన కృషి మరువలేనిది అన్నారు. తన గ్రామాన్ని అభివృద్ధి కోసం సంత డబ్బులు ఖర్చు చేసి గ్రామాన్ని అభివృద్ధి చేశారు అన్నారు. అప్పులు చేసి పనులు చేశారన్నారు. నేటితో సర్పంచ్లు పదవి కాలం ముగుస్తున్నందున బాగా కష్టపడి పని చేసిన సర్పంచ్‌అంగెరీ శ్రీనివాస్ రెడ్డికి పాలకవర్గానికి సన్మానం చేసి కృతజ్ఞతలు తెలిపారు. ఐదేళ్లపాటు చిత్తశుద్ధితో పనిచేసిన సర్పంచ్ సేవలు ప్రజల్లో గుర్తుంటాయి అన్నారు. ఈ కార్యక్రమంలో మండల్. బి.ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు వెంకట్ ఎంపీ ఓ యాదగిరి, జిల్లా పంచాయతీ కార్యదర్శుల సంఘం అధ్యక్షులు ఆర్ నర్సింలు, ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు గ్రామపంచాయతీ పాలకవర్గం సభ్యులు మరియు మాజీ ఎంపీపీ ఒగ్గు మల్లయ్య నాయకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# మహాత్మా గాంధీ అడుగుజాడల్లో ప్రతి ఒక్కరు పయనించాలి

★ సర్పంచ్ సౌమ్య వెంకట్రామిరెడ్డి



కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (జనవరి 30):జాతిపిత మహాత్మా గాంధీ అడుగుజాడల్లో ప్రతి ఒక్కరు పయనించాలని కుల్కచర్ల సర్పంచ్ సౌమ్య వెంకట్రామిరెడ్డి అన్నారు. మంగళవారం కుల్కచర్ల మండల కేంద్రంలో కుల్కచర్ల గ్రామపంచాయతీ ఆవరణలో జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ... సత్యం, అహింస, ధర్మం అనే నినాదాలతో భారతదేశానికి స్వతంత్రం తీసుకొచ్చిన గొప్ప మహానుభావుడు మహాత్మా గాంధీ అసత్యాన్ని వీడనాడి సత్యాన్ని చేతపట్టి ధర్మ మార్గంలో నడిచి బ్రిటిష్ వారిని తరిమి కొట్టిన గొప్ప నేత మహాత్మా గాంధీ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు మోత్కూరు వెంకటేష్, మాజీ ఉప సర్పంచ్ కడుమూరు బాల్ రెడ్డి, పోస్ట్ మెన్ సురేష్, గ్రామపంచాయతీ సిబ్బంది రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# పౌర హక్కులను ప్రతి ఒక్కరికి అవగాన అవసరం

నాయబ్ తహసీల్దార్ నర్సింహులు, ఎస్ఐ రవిగౌడ్



దోమ, మేజర్ న్యూస్(జనవరి 30): పౌర హక్కులను ప్రతి ఒక్కరికి అవగాన అవసరమని నాయబ్ తహసీల్దార్ నర్సింహులు, ఎస్ఐ రవిగౌడ్ అన్నారు. మంగళవారం దోమ మండల పరిధిలోని ఐనాపూర్ గ్రామంలో పౌర హక్కులపై గ్రామస్తులకు అవగాహణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా నాయబ్ తహసీల్దార్ మాట్లాడుతూ... ప్రతి పౌరుడు తమ హక్కులను వినియోగించుకోవడంతో పాటు ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులపై అవగాహణ కలిగి ఉండాలన్నారు. నిమ్న జాతుల వారిని కించపర్చడం, పౌరహక్కులకు భంగం వాటిల్లేలా వ్యవహరిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అంటరానితనాన్ని నిర్మూలించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. వివక్ష లేకుండా ప్రజలందరూ కలిసిమెలసి జీవించాలని కోరారు. అనంతరం ఎస్ఐ రవిగౌడ్ మాట్లాడుతూ..రోడ్డు ప్రమాదాలపై ప్రజలకు అవగాహణ కల్పించారు. రోడ్డుపై ప్రయాణించే ప్రతి ఒక్కరూ నియమనిబంధనలను పాటించాలన్నారు. ప్రతి వాహనదారుడు హెల్మెట్ ధరించాలన్నారు. మధ్యం సేవించి వాహన నడిపిస్తే కేసులు నమోదు చేస్తామన్నారు. చిన్నారులకు వాహనాలు ఇస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ సుదర్శన్, ఎస్సీ హస్టల్ వార్డెన్ శంకర్, ఏఎస్ఐ సూర్యనారాయణచారి, గ్రామ సర్పంచ్ మల్లేశ్, ఎంపీటీసీ విజయ, వార్డు సభ్యులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# రక్తదానం చేసిన యువకులు



వికారాబాద్, మేజర్‌న్యూస్ (జనవరి 30): హైదరాబాద్ పట్టణంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రెండు సంవత్సరాల బాబుకు చికిత్స నిమిత్తం ఏ పాసిటివ్ రక్తం అవసరం కావడంతో వారి కుటుంబ సభ్యులు సోషల్ మీడియా ద్వారా బంధువుల ద్వారా వెతడం మొదలుపెట్టారు. అయితే వికారాబాద్ జిల్లా ధరూర్ మండల కేరెల్లి గ్రామానికి చెందిన గోవర్ధన్ రెడ్డి, కోట్పల్లి మండల కేంద్రానికి చెందిన రాజేష్ వారికి కావలసిన ఏ పాజిటివ్ రక్తం శుక్రవారం సకాలంలో అందచేసి ప్రాణాలను కాపాడేందుకు రక్తదానం చేసిన వారికి స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు.

# రాబోవు రోజుల్లో ఇందిరమ్మ కానుకగా లక్ష నగదుతో పాటు తులం బంగారం

**- ఎన్నికల మెనిఫెస్టోలో పొందుపర్చిన ప్రతి హామిని కాంగ్రెస్ ప్రభుత్వం తప్పక నెరవేరుస్తుంది**

**- లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి చెక్కుల పంపిణీలో ఆర్కపల్లి సర్పంచ్, డిసిసి కార్యదర్శి ఏర్పుల జంగయ్య**



మాడ్గుల, మేజర్‌న్యూస్ (జనవరి 30): తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఆవిర్భావ అనంతరం 10యేండ్ల బిఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో కళ్యాణలక్ష్మి, షాదిముబారక్ పథకాల ద్వారా పేదింటి ఆడబిడ్డల పెళ్ళిలకు ఒకలక్షా నూట పదహారు రూపాయల ఆర్థిక సహాయం అందించగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సారథ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ కానుకగా పేదింటి ఆడబిడ్డల పెళ్ళిలకు లక్ష రూపాయల నగదుతో పాటు తులం బంగారం ఇవ్వనుందని మాడ్గుల మండలం ఆర్కపల్లి గ్రామ సర్పంచ్, ఉమ్మడి జిల్లా కాంగ్రెస్ కమిటి కార్యదర్శి ఏర్పుల జంగయ్య అన్నారు. ఈ యేడాది డిసెంబర్7వ తేది తరువాత వివాహాలు చేసుకున్న లబ్ధిదారులందరికి కాంగ్రెస్ ప్రభుత్వం ఈ పథకాన్ని వర్తింపజేస్తుందని ఆయన వివరించారు. ఆర్కపల్లి గ్రామపంచాయతికి చెందిన 6మంది లబ్ధిదారులకు గత ప్రభుత్వ హాయంలో మంజూరైన కళ్యాణలక్ష్మి పథకం చెక్కులను మంగళవారం మండల కాంగ్రెస్ కిసాన్‌సెల్ ఉపాధ్యక్షులు కనగంటి కొండల్‌రెడ్డితో కలిసి ఆయన లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పుల మాట్లాడుతూ రాబోవు రోజుల్లో 6 గ్యారెంటీలన్నింటితో పాటు అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ మెనిఫెస్టోలో పొందుపర్చిన ప్రతి హామిని రాష్ట్ర ప్రభుత్వం తప్పక నెరవేరుస్తుందన్నారు. లబ్ధిదారులంతా కాంగ్రెస్ ప్రభుత్వ పథకాలను సద్వినీయోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కళ్యాణలక్ష్మి పథకం లబ్ధిదారులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# ఘనంగా మహాత్మగాంధీ 76వ వర్ధంతి

**బాపూజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు**



కందుకూరు, మేజర్‌న్యూస్ (జనవరి 30): జాతిపిత మహాత్మగాంధీ 76వ వర్ధంతిని పురస్కరించుకుని బాపూజీ చిత్రపటానికి పూలమాలు వేసి ఘనంగా నివాళ్ళర్పించారు. మంగళవారం కందుకూరు మండల కేంద్రంలో జిల్లా ఆర్యవైశ్య సంఘం ఉపాధ్యక్షులు కంచకూరి వెంకటేశ్వర్లు గుప్త ఆధ్వర్యంలో తెలంగాణ హ్యూమన్ రైట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులుఘన టి.ఆంజనేయులుతో కలిసి గాంధీజీ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొని ఆయన సేవలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మహాత్ముడు దేశ విముక్తి కల్పించడానికి అహింస, సత్యాగ్రహ దీక్షల ద్వారా స్వాతంత్ర్య ఉద్యమంలో చురుకుగా పాల్గొన్నారని, దేశం కోసం బాపూజీ చేసిన త్యాగం, కృషి ఎన్నటికి మరువలేనివన్నారు. ఆయన ఆశయ సాధనకోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో హ్యూమన్ రైట్స్ జాయింట్ సెక్రటరీ నిజాముద్దీన్, జిల్లా కార్యదర్శి మల్లేష్, బీజేపీ నాయకులు దేశం సత్తిరెడ్డి, కాళిదాసు, వెంకట్, వెంకటరమణ, పాండు గౌడ్, రఘుబాబు తదితరులు పాల్గొన్నారు.

# హాస్టల్ సమస్యలను పరిష్కరించాలి

**–పీడీఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఖానాపురం రాజేష్**




చేవెళ్ల, మేజర్‌న్యూస్(జనవరి 30) ః పేద, మధ్యతరగతి విద్యార్థులు చదువుతున్న సంక్షేమ వసతి గృహాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలంటూ మంగళవారం పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో చేవెళ్ల ఆర్డీవో సాయిరాంకు వినతి పత్రం అందజేశారు. ఈసందర్భంగా పీడీఎస్‌యూ ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి ఖానాపురం రాజేష్ మాట్లాడుతూ.... ప్రభుత్వ సంక్షేమ వసతి గృహ భవనాలు శిథిలావస్థకు చేరి పెచ్చులూడిపోతున్నాయని, శిథిలావస్థకు చేరిన హాస్టల్ భవనాలను తొలగించి నూతన భవనాలు కట్టించాలన్నారు. వసతి గృహంలో నీటి కొరత ఉందన్నారు. పెరిగిన నిత్యావసర ధరలకనుగుణంగా విద్యార్థులకు మెస్ చార్జీలు పెంచాలని, పూర్తి స్థాయి వార్డెన్, వర్కర్స్‌ను నియమించాలన్నారు. చేవెళ్లలోని ఎస్సీ బాలుర వసతి గృహంలో నీటి సమస్య శాశ్వత పరిష్కారానికి బోరు వేయించాలని, బీసీ బాలుర వసతి గృహంలో అనేక సమస్యలు ఉన్నాయన్నారు. వసతి గృహం ప్రహరీ గోడ ఏర్పాటు చేయాలన్నారు. వసతి గృహాల సమస్యలను పరిష్కరించకపోతే పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున్న ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో పీడీఎస్‌యూ డివిజన్ అధ్యక్షులు కొజ్జెంకి జైపాల్, కార్యదర్శి బోజ్జి శ్రీకాంత్, ఉపాధ్యక్షులు న్యాలట ఆశోక్, మల్లెపల్లి సురేష్, మండల అధ్యక్షులు నర్సింహా, కార్యదర్శి ఆశోక్, నాయకులు శివకుమార్, శ్రీశైలం, నిఖిల్, సాయికుమార్, అజయ్‌కుమార్,సుజ్ఞానం, మహేష్ తదితరులు ఉన్నారు.

## నిరుపేదలకు వరం ముఖ్యమంత్రి సహాయ నిధి ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి



జల్ పల్లి, మేజర్ న్యూస్ (జనవరి30):నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయనిధి వరంగా నిలుస్తుందని అన్నారు మాజీ మంత్రి,మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి. జల్ పల్లి మున్సిపాలిటీ శ్రీరామ కాలనీకి చెందిన డి సంగ్రామ్ గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ ఆర్థిక స్తోమత లేక, చికిత్స కోసం స్థానిక 18వ వార్డు కౌన్సిలర్ లక్ష్మీనారాయణకు తెలియజేశాడు. ఈ విషయంపై మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి దృష్టికి తీసుకెళ్లగా ఎమ్మెల్యే ప్రత్యేక చొరవతో ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా 1లక్ష 50వేల రూపాయల చెక్కును మంజూరు చేయించారు. మంజూరైన చెక్కును మంగళవారం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి నివాసంలో స్థానిక కౌన్సిలర్ ద్వారా సంగ్రామ్ కుటుంబ సభ్యులకు అందజేశారు. చెక్కును అందుకున్న బాధితుడు హర్షం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యే కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## నూతన సీఐ మక్బుల్ జానికి శుభాకాంక్షలు తెలిపిన వినోద్ చారీ



కందుకూరు, మేజర్‌న్యూస్ ( జనవరి 30): కందుకూరు ఎస్‌హెచ్‌వో నూతనంగా బాధ్యతలు స్వీకరించిన సీఐ ఎండి.మక్బుల్ జానికి మంగళవారం ఎన్ఎస్‌యుఐ రంగారెడ్డి జిల్లా ప్రధానకార్యదర్శి తల్లోజు వినోద్ చారీ ఆధ్వర్యంలో కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఎన్ఎస్‌యుఐ నాయకులు తదితరులు ఉన్నారు.

# రాయితీలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

**ఎంపీటీసీ కుండె వెంకటేష్**




మహేశ్వరం,మేజర్‌న్యూస్(జనవరి 30): ప్రభుత్వ రాయితీలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని నాగారం ఎంపీటీసీ సభ్యులు కుండె వెంకటేష్ తెలిపారు. మంగళవారం మండలంలోని నాగారం రైతు వేదికలో ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో పామ్‌ఆయిల్ పంట సాగు పై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా కుండె వెంకటేష్ మాట్లాడుతూ...పామ్ ఆయిల్ సాగును తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలు పొందవచ్చని అన్నారు. పామ్ ఆయిల్ తోటలు వెసుకోనే రైతులకు మొక్కకుల 90 శాతం రాయితి, డ్రిపుకి ఎస్సీ ఎస్టీలకు వంద శాతం ఓబిసిలకు 80 నుండి 90 శాతం రాయితి ఇస్తున్నారని, అదేవిధంగా 4 సంవత్సరాలకు ఎకరానికి 4200 మెయిన్‌టేనేన్స్ ప్రభుత్వం అందిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఉద్యాన శాఖ అధికారి వై సౌమ్య, ప్రమోద్ కుమార్, ఎఈవో దీనా, మల్లేష్ రైతులు తదితరులు పాల్గొన్నారు.

# స్వేచ్ఛ స్వాతంత్రాలు ఇచ్చిన మహా మనిషి మహాత్మా గాంధీ

**★మాజీ మంత్రి మహేశ్వరం నియోజకవర్గం శాసనసభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి**





బాలాపూర్ మేజర్ న్యూస్(జనవరి 30); స్వేచ్ఛ స్వాతంత్రాలు ఇచ్చి భారతదేశానికి ఊపిరి ఊదిన మహాత్మా గాంధీ వర్ధంతి జరుపుకోవడం గొప్ప విషయమని మహేశ్వరం నియోజకవర్గం శాసన సభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి పేర్కొన్నారు. మహేశ్వరం నియోజకవర్గంలోని మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో చందన చెరువు కట్ట వద్ద జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాల వేసి పలువురు నాయకులు తో పాటు మాజీ రాష్ట్ర విద్యాశాఖ మంత్రి స్థానిక ఎమ్మెల్యే సబితా రెడ్డి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ... అహింసా వాదంతో దేశానికి స్వేచ్ఛ వాయువులు అందించిన జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి జరుపుకోవడం ఆనందంగా ఉందని అన్నారు. మీర్పేట్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న కార్యకర్తలు అభిమానులు కార్పొరేటర్లు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మేయర్ దుర్గా దీప్ లాల్ చౌహాన్, డిప్యూటీ మేయర్ తీగల విక్రమ్ రెడ్డి, కందుకూరు జడ్పిటిసి జంగారెడ్డి, పార్టీ అధ్యక్షులు కామేష్ రెడ్డి, కార్పొరేటర్లు కో ఆప్షన్ సభ్యులు టిఆర్ఎస్ నాయకులు మహిళలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## వార్డు అభివృద్ధికి కృషి : కౌన్సిలర్ సప్పిడి లావణ్య రాజు



మహేశ్వరం,మేజర్‌న్యూస్ (జనవరి 30): వార్డు అభివృద్ధికి కృషి చేస్తామని కౌన్సిలర్ సప్పిడి లావణ్య రాజు ముదిరాజ్ అన్నారు. మంగళవారం తుక్కుగూడ మున్సిపాలిటీ 13వ వార్డులో 15 లక్షల వ్యవయంతో అండర్ డ్రైనేజీ ,సిసి రోడ్లు పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సమస్యలు ఉంటే తమ దృషికి తీసుకరావాలని , వాటిని ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి సహాయంతో పరిష్కరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సతీష్, రాకేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# అవినీతి అక్రమాలకు ఆస్కారం ఉన్న పలు అంశాలను వెంటనే రద్దు చేయాలి

- అభివృద్ధి పనులను పక్కన పెట్టి అక్రమాల అంశాలను పెట్టారు
- చెర్ పర్సన్ అవినీతిని గుట్టు రట్టు చేస్తాం
- వైస్ చైర్ పర్సన్ దీప నర్సింహులు వెల్లడి



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న కౌన్సిలర్స్.

తాండూరు మేజర్ న్యూస్ (జనవరి 30)ః తాండూరు మున్సిపల్ కు సంబంధించి చైర్ పర్సన్ స్వప్న అభివృద్ధి పనులకు సంబంధించిన పనులను పక్కన పెట్టి అవినీతి అక్రమాలకు ఆస్కారం ఉన్న పనులను మున్సిపల్ ఎజెండాలో పెట్టారు అని తాండూరు మున్సిపల్ లోని బిఆర్ఎస్ పార్టీకి చెందిన పలువురు కౌన్సిలర్స్ మండిపడ్డారు. ఈ మేరకు మంగళవారం నాడు వారు పట్టణంలోని తాజా మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి నివాసంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ దీప నర్సింహులు మాట్లాడుతూ... అభివృద్ధి పనులకు సంబంధించిన అంశాలను ఎజెండాలో పెట్టకుండా చేర్మన్ తమ పర్సనల్ ఎజెండాను తయారు చేసుకొని ఎజెండాలో పెట్టారు అని అన్నారు. మున్సిపల్ కు చెందిన కౌన్సిలర్స్ ను సంప్రదించకుండా అవినీతి అక్రమాలకు ఆస్కారం ఉన్న పనులను ఎజెండాలో పెట్టారని ఆమె మండిపడ్డారు. గతంలో మెజార్టీ సభ్యులు వ్యతిరేకించిన అంశాలనే మళ్ళీ ఎజెండాలో పెట్టారు అని అన్నారు. ప్రజలకు ఏలాంటి ఉపయోగం లేని పనులను పెట్టడం దారుణం అని అన్నారు. ఇప్పుడు సమ్మర్ సీజన్ ప్రారంభం ఐనది అని అందుకు చేపట్టవలసిన పనులను పెట్టకుండా గ్రీన్ బడ్జెట్ కింద ఇతర అంశాలను పెట్టారు అని ఆమె అన్నారు.పార్క్ ల అభివృద్ధి పేరిట పనులు పెడుతూ అక్రమాలకు పాల్పడలని చూస్తున్నారు అని అన్నారు. మున్సిపల్ పరిధిలోకి రాని కొకట్ గ్రామ పంచాయతీలోకి వచ్చే పార్క్ కు నిధులు పెట్టడం ఏమిటి అని అన్నారు. ఉన్నా పాకింగ్ మెషీన్ లకు పని లేదు అని మళ్ళీ కొత్తగా కొనాలని చూడడం ఏమిటి అని అన్నారు చెర్మన్ పెట్టిన సింగిల్ ఎజెండాను ఒప్పుకోము అని అన్నారు. అవినీతి అక్రమాలను ఒప్పుకొని అని చెప్పే ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి ఈ విషయలపై దృష్టి పెట్టాలి అని పలువురు కౌన్సిలర్స్ పేర్కొన్నారు. ఈ మీడియా సమావేశంలా కౌన్సిలర్స్ శ్రీనివాస్ రెడ్డి,రఘు,ఆసీఫ్,సింధుజా గౌడ్, ముక్తార్ నజ్,శోబరాణి తొపాటు బిఆర్ఎస్ పార్టీ టౌన్ ప్రెసిడెంట్ అప్పు తదితరులు పాల్గొన్నారు.

# అఖిల భారత హిందూ సమాజం ఆధ్వర్యంలో శ్రీశైలంకు గోవు మహాపాదయాత్ర శివదీక్ష...

### గురు స్వాములు చెన్నయ్య ముదిరాజ్, కృష్ణయ్య యాదవ్



శ్రీశైలం గోవు మహా పాదయాత్ర పోస్టర్ విడుదల చేస్తున్న శివ స్వాములు.

కుల్కచర్ల, మేజర్ న్యూస్(జనవరి30):హిందూ బంధువులందరికీ కూడాగోవులను రక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యతగా స్వీకరించాలనిశ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి ఆశీస్సులతో మండల కేంద్రం నుండి శ్రీశైలం వరకు గోవు మహాపాద యాత్ర నిర్వహిస్తున్నట్లు శివదీక్ష గురు స్వాములు చెన్నయ్య ముదిరాజ్, కృష్ణయ్య యాదవులు తెలిపారు. మండల కేంద్రంలో గోవు మహా పాదయాత్ర గోడపత్రిని విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... ఈ నెల 31 వ తారీకు నుండి పరిగి మండలం సైదుపల్లి గ్రామం నుండి గోవు మహా పాదయాత్ర బయలుదేరి కుల్కచర్ల మండల కేంద్రంలో అఖిల భారత హిందూ సమాజం ఆధ్వర్యంలో శ్రీశైల మల్లికార్జున స్వామి వద్దకు బయలుదేరిన గోవు మహా పాదయాత్రకు ప్రత్యేక పూజలు నిర్వహించి పాదయాత్రను కొనసాగిస్తామని వారు తెలిపారు. గో పాదయాత్రకు శివదీక్ష స్వాములు అందరూ కూడా భారీగా తరలిరావాలని వారు పిలుపు నిచ్చారు.ఈ కార్యక్రమంలో బసవరాజు, రఘు, పెంటయ్య,కృష్ణయ్య, భీమయ్య,రాజు,శ్రవణ్ కుమార్,శివ స్వాములు తదితరులు పాల్గొన్నారు.

# గత ప్రభుత్వం సర్పంచులకు పూర్తి స్వేచ్ఛ ఇచ్చింది

- ఎంపీపీ రజితరాజమల్లారెడ్డి
- వాహనదారులనిర్లక్ష్యం వల్ల109 మంది మృతి : ట్రాఫిక్ ఏసీపీ కడారు వెంకట్ రెడ్డి
- అధికారులు సీట్ బెల్ట్ పెట్టుకుని సెల్ఫీ పంపండి : తహసీల్దార్ శైలజ



మేడ్చల్, మేజర్ న్యూస్ (జనవరి 30) :ప్రజలు, పాలకులు, అధికారులు సమన్వయంతో పనిచేస్తేనే సత్ఫలితాలు పొందుతామని మేడ్చల్ మండల ఎంపీపీ వీర్లపల్లి రజితరాజమల్లా రెడ్డి అన్నారు. మంగళవారం మేడ్చల్ మండల పరిషత్ కార్యాలయంలో సర్వసభ్య సమావేశం ఎంపీపీ వీర్లపల్లి రజితరాజమల్లా రెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ గత ప్రభుత్వం సర్పంచులకు పూర్తి స్వేచ్ఛ ఇచ్చిందని అన్నారు. ఆ స్వేచ్ఛతోనే గత ప్రభుత్వంలో సర్పంచులు తమ గ్రామాలను సకల సౌకర్యాలతో తీర్చిదిద్దారని గత రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు గ్రామాలలో ప్రతి ఒక్కరికి అందేలా సర్పంచులు కీలక పాత్ర పోషించారని తెలిపారు. దేశ, రాష్ట్ర రాజకీయాలు చేయవచ్చని కానీ గ్రామ రాజకీయాలు చేయాలంటే ఎంతో ఓపిక కావాలన్నారు. గ్రామాల్లో ఆధిపత్య పోరుకు స్వస్తి పలికాలని సర్పంచులు, ఎంపీటీసీలు, అధికారులు కలిసి పని చేస్తేనే ప్రజలకు మేలు జరుగుతుందని సూచించారు. అనంతరం మేడ్చల్ ట్రాఫిక్ ఏసీపీ కడారు వెంకటరెడ్డి ట్రాఫిక్ అవేర్నెస్ ప్రోగ్రాం ద్వారా దృశ్యాల రూపంలో ప్రమాదాలు జరగకుండా ఎలాంటి చర్యలు తీసుకోవాలో చూపించారు. ఈ సందర్భంగా ఏసీపీ కడారు వెంకట్ రెడ్డి మాట్లాడుతూ వాహనదారులు సరైన జాగ్రత్తలు తీసుకోకపోవడం, వారి నిర్లక్ష్యం కారణంగానే గత సంవత్సరం109 మంది మృతి చెందారని తెలిపారు. బ్రతుకుతెరువు కోసం ఇతర రాష్ట్రాల నుంచి వచ్చి ఇక్కడ పని చేసుకుంటూ రోడ్డు దాటే సమయంలో, యూటర్న్ తీసుకునే సమయంలో, ద్విచక్ర వాహనాలపై ప్రయాణించేటప్పుడు హెల్మెట్ ధరించకపోవడం, కార్లలో ప్రయాణించేటప్పుడు సీట్ బెల్ట్ పెట్టుకోకపోవడం వల్ల జరిగే చిన్న చిన్న నిర్లక్ష్యాల వల్ల వారి భవిష్యత్తును అంధకారం చేసుకోవడమే కాకుండా వారి కుటుంబానికి తీరని మనోవేదనను మిగిలుస్తున్నారని ఇప్పటికైనా ప్రతి ఒక్కరూ సరైన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అనంతరం మేడ్చల్ మండల తహసీల్దార్ శైలజ మాట్లాడుతూ ఇక్కడున్న అధికారులు, సర్పంచులు, ఎంపీటీసీలు ఎవరెవరు వారు నడిపే వాహనాలలో సీట్ బెల్ట్ పెట్టుకుంటారో లేదో తెలియదు కానీ నేను మాత్రం సీటు బెల్టు ఇప్పటివరకు పెట్టుకోలేదు కాబట్టి ఇకనుంచి నేను సీట్ బెల్ట్ ధరిస్తాను నాతో పాటు మీరు, మనమందరం కుటుంబం కోసం కష్టపడుతున్నాం కాబట్టి మీ కుటుంబ సభ్యుల కోసమైనా సీట్ బెల్ట్ పెట్టుకోవాలని అలాంటప్పుడే ఈ రోడ్డు ప్రమాదాలను నివారించవచ్చని సూచించారు. కావున ప్రతి ఒక్కరూ ఇకనుంచి అధికారులు సీట్ బెల్ట్ పెట్టుకుని సెల్ఫీ పంపాలని ఆమె కోరారు. దీంతోపాటు నేషనల్ బెనిఫిట్ స్కీం ద్వారా కుటుంబాన్ని పోషించే వ్యక్తికి అనుకోని ప్రమాదం జరిగి మరణించినట్లయితే వారు దరఖాస్తు చేసుకుంటే మరణించిన వ్యక్తి కుటుంబ సభ్యులకు



రూ.50 వేలు అందిస్తామని దీంతోపాటు హిట్ అండ్ రన్ కేసులో కుటుంబాన్ని పోషించే వ్యక్తికి ప్రమాదం జరిగి మరణించినట్లయితే ఆ వ్యక్తి కుటుంబ సభ్యులకు రూ.50 వేల నుంచి రూ.లక్ష అందిస్తామని ఇందుకు పోలీస్ శాఖ నుంచి ఎఫ్ఐఆర్ కాపీతో దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ అమ్మగారి శైలజ, సర్పంచ్ల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షుడు అమ్మగారి విజయనందరెడ్డి, మండల అభివృద్ధి అధికారిని జె.పద్మావతి, వ్యవసాయ అధికారిని అర్చన, వైస్ ఎంపీపీ గోపని వెంకటేష్, పిఎసిఎస్ చైర్మన్ సద్ది సురేష్ రెడ్డి, మండల కో ఆప్షన్ సభ్యులు షేక్ రుక్సానాయూనిఫాష, సర్పంచులు డబిల్ పూర్ గ్రామ సర్పంచ్ వీర్లపల్లి గీతాభాగ్యరెడ్డి, రాయిలాపూర్ సర్పంచ్ మెట్టు నర్మదాగోపాల్ రెడ్డి, కోనాయిపల్లి సర్పంచ్ గుంటి శేఖర్, మైసిరెడ్డిపల్లి సర్పంచ్ మల్లిగారి కరుణాకర్, నూతన్ కల్ గ్రామ సర్పంచ్ చిన్నొల్ల కవితజీవన్, లింగాపూర్ గ్రామ సర్పంచ్ లక్ష్మీ సంజీవయ్య, సోమారం రణమల్ల కరుణాకర్ రెడ్డి, మునీరాబాద్ గ్రామ సర్పంచ్ చిట్టిమిల్లా గణేష్, రావల్ కోల్ సర్పంచ్ రాజబోయిన మహేష్, రాజ బొల్లారం తండా సర్పంచ్ మాలోత్ మంగ్యా నాయక్లతో పాటు ఎంపీటీసీలు, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.



# ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రంపై అవగాహన



కొడంగల్, మేజర్ న్యూస్ (జనవరి 30): ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రంపై ఓటర్లకు రెవెన్యూ అధికారులు అవగాహన కల్పించారు. మంగళవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో ఓటర్లకు నమూనా ఓటింగ్ యంత్రం (ఈవీఎం)పై కంట్రోల్ యూనిట్, బ్యాలెట్ యూనిట్, వీవీ ప్యాట్లు పని చేసే విధానంపై వివరించారు. ఈ సందర్భంగా వికారాబాద్ జిల్లా అడిషనల్ కలెక్టర్ లింగ్యానాయక్ ఈవీఎంలపై ఓటర్లకు కల్పిస్తున్న అవగాహన కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటర్లు స్వయంగా ఓటు వేసి అనుమానాలను నివృత్తి చేసుకునేందుకు డెమో ఈవీఎంలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఓటర్లు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ బీ.విజయ్‌కుమార్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# మైలారం నూతన గ్రామ పంచాయతీ భవనం ప్రారంభం



పంచాయతీ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం

ధారూర్, మేజర్ న్యూస్ (జనవరి 30)ః మండల పరిధిలోని మైలారం గ్రామ పంచాయతీ నూతన భవనాన్ని మంగళవారం సర్పంచ్ బాబ్యా నాయక్, సర్పంచ్‌ల సంఘం మండల అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి లతో కలిసి ప్రారంభించారు. నూతన గ్రామపంచాయతీ భవనం ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా ఎంపీపీ విజయలక్ష్మి, హాజరై కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ సత్యనారాయణ రెడ్డి, వైస్ ఎంపీపీ విజయ్ కుమార్,మండల ఎస్టీసెల్ అధ్యక్షుడు దేవేందర్,స్థల దాత నవాబ్ మీర్ సాజిద్ అలీ ఖాన్,ఎంపీడీవో చెన్నారెడ్డి, ఎంపీఓ షఫీఉల్లాఖాన్, పంచాయతీ కార్యదర్శి మమత, ఉప సర్పంచ్ పి.వెంకటేశం, వడ్ల నందు, యూనూస్, ప్రభాకర్ రెడ్డి, వెంకట్రాంరెడ్డి, ఎంపీటీసీ రవి, వార్డు సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# నేవీ రాడార్‌తో మానవ మనుగడకు ముప్పు

● నాయకుల స్వలాభం కోసం ఏర్పాటు చేసే ప్రాజెక్టులతో ప్రజలకు నష్టం ● నేవీకి వందల ఎకరాల భూమిని అప్పగించడంలో అంతర్యం ఏమిటో చెప్పాలని డిమాండ్ ● ఈ ప్రాంత నాయకులకు నేవీ పై ఎందుకు అత్యుత్సాహం ● ప్రజాభిప్రాయ సేకరణ చేసి ప్రభుత్వం పునరాలోచించాలి ● జనజీవనం లేని ప్రాంతంలో ప్రాజెక్టులను ఏర్పాటు చేయండి ● మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి



విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే మహేష్ రెడ్డి.

పూడూరు,మేజర్‌న్యూస్(జనవరి30):కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా వ్యతిరేక విధానాలతో నేవీ రాడార్ స్టేషన్‌ను ఏర్పాటు చేస్తున్నాయని మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి అన్నారు. దామగుండం అటవీ ప్రాంతంలో నేవీ రాడర్ స్టేషన్‌ను ఏర్పాటు చేయవద్దని ప్రభుత్వం తిరిగి పునరాలోచించాలని సూచించారు.మంత్రి కొండా సురేఖ మీడియా సమావేశంలో నేవీ రాధర్‌పై అవగాహన లేకుండా గత బిఆర్ఎస్ ప్రభుత్వం పై బురదజల్లే ప్రయత్నం చేసిందని మండిపడ్డారు. ఈ విషయం కోసం మండల పరిధిలోని మన్నెగూడ గెస్ట్ హౌస్‌లో విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... 2009లో నేవీ ప్రాజెక్ట్ అప్పటి ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ హయాంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రారంభించినట్లు వెల్లడించారు. అనుమతులు బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే ఇచ్చారన్న మంత్రి మాటల్లో నిజం లేదని అన్నారు. 2009–14 వరకు కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వమే ఉందని ఫస్ట్ ఫేస్ అనుమతులు అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వమే ఇచ్చిందన్నారు.కేంద్రంలో అప్పుడు ఏ ప్రభుత్వం ఉందో మంత్రి తెలుసుకోవాలని సూచించారు.ఈ ప్రాజెక్టుతో ప్రజల ప్రాణాలకు ముప్పుందని శాస్త్రవేత్తలు చెబుతుంటే మంత్రి ఎలాంటి ప్రాణా నష్టం జరగడం జరగదని చెప్పడంలో అంతర్యం ఏమిటో చెప్పాలని అన్నారు. పశుపక్షాదులు లక్షలకు పైగా చెట్లు ప్రశాంతంగా మనుషులు జీవిస్తుంటే వారి జీవితాలలో నేవీ రాధర్‌తో పెనుముప్పు తెచ్చిపెడుతున్నరని మండిపడ్డారు.కాంగ్రెస్ ప్రభుత్వం నేవీ రాడర్‌పై కేసు ఉన్న సంగతి అన్న తెలుసా అని చురకలు అంటించారు.ప్రాజెక్టును ప్రజలు వ్యతిరేకిస్తుంటే ప్రభుత్వం ఎందుకు ఒప్పందాలు చేస్తుందో ప్రజా కోర్టులో సమాధానం చెప్పాలని అన్నారు.నేవికి భూములు అప్పజెప్పాలని ప్రభుత్వం విశ్వ ప్రయత్నం చేస్తుందని అన్నారు.ప్రజల మధ్యన చిచ్చుపెట్టి ఏ ప్రాజెక్టు అయినా ప్రజల పక్షాన నిలబడి వారికి అండగా ఉంటామని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ మల్లేశం, మాజీ ఏఎంసీ చైర్మన్ అజరుద్దీన్, దామగుండం పరిరక్షణ సమితి సభ్యులు వెంకటయ్య, రాజేందర్,రామన్న మాదిగ, సత్యానంద స్వామి, కో–ఆప్షన్ సభ్యులు అయుబ్ ఖాన్,నాయకులు జావేద్,దయ గౌడ్, శ్రీనివాస్ గుప్తా,మాజీ సర్పంచ్ సాయిలు, ఆసిఫ్, అన్వర్, తదితరులు పాల్గొన్నారు.

## దళితుల అభ్యున్నతికి ప్రభుత్వం కృషి చేస్తుంది

### ఇన్చార్జీ తహశిల్దార్ అశోక్ కుమార్



అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పిస్తున్న సర్పంచ్, అధికారులు.

ఘట్‌కేసర్ రూరల్, మేజర్ న్యూస్( జనవరి 30): దళితులకు ప్రభుత్వం అన్ని విధాల అండగా ఉంటుందని ఇన్చార్జీ తహశిల్దార్ అశోక్ కుమార్ అన్నారు. ఘట్ కేసర్ మండలం ప్రతాప్ సింగారం గ్రామ పంచాయితీ కార్యాలయంలో ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు తాల్క రాములు ఆధ్వర్యంలో స్థానిక సర్పంచ్ వంగూరి శివశంకర్ అధ్యక్షతన జరిగిన పౌర హక్కుల దినోత్సవం కార్యక్రమాన్ని మంగళవారం అంబేద్కర్ చిత్రపటానికి పూల మాలవేసి ప్రారంభించారు. ఈ మేరకు తహశిల్దార్ అశోక్ కుమార్ మాట్లాడుతూ అంటరాని తనాన్ని తరిమికొట్టే విధంగా ప్రతి ఒక్కరు చైతన్యం కావాలని, దళితులు అనగారి వర్గాల వారికి తము ఎప్పుడు అండగా ఉంటామని తెలిపారు. అనంతరం సర్పంచ్ వంగూరి శివశంకర్ మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగం ద్వారా అందించిన హక్కులను ప్రతి ఒక్కరు అందిపుచ్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మేడిపల్లి పోలీస్ స్టేషన్ ఎస్ఐ తిరుపతి, ఆర్ ఐ పద్మాచారీ, ఉపసర్పంచ్ అబేద భేగం, వార్డు సభ్యులు బండిరాల లలీత, తదితర నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

# పాలకవర్గం పదవీకాలం ముగిసింది

# అక్రమాలపై చర్యలు కఠినమే : ఎంపీవో వినూత్న

● బంజర్ దొడ్డి స్థలం కబ్జా నిర్మాణం కూల్చివేత, పలు షెడ్లపై చర్యలు ● తిరిగి నిర్మిస్తే చర్యలు కఠినమే



కీసరలో బంజర్ దొడ్డి కబ్జా చేసి నిర్మించిన భవనంను కూల్చేస్తున్న అధికారులు

కీసర, మేజర్ న్యూస్:కొంతమంది పైరవికారుల కన్నుసన్నలో కీసర గ్రామకంటం బంజర్ దొడ్డి కబ్జా చేసి నిర్మించిన నిర్మాణంను పంచాయతి అధికారులు కూల్చివేశారు. గత కొన్ని రోజులుగా కీసర పంచాయతి పరిధిలో జరుగుతున్న అక్రమ నిర్మాణాలు, ప్రభుత్వ, గ్రామకంఠం భూమి బంజర్ దొడ్డి స్థలం కబ్జా, షెడ్ల నిర్మాణాలపై అధికారులకు పలుసార్లు ఫిర్యాదులు వెళ్లిన విషయం తెలిసిందే. ఈ మేరకు కీసర గ్రామ పంచాయతీ పరిధిలో జరుగుతున్న ఈ అక్రమ నిర్మాణాలను నియంత్రించే దిశగా చర్యలకు ప్రణాళిక తయ్యారుచేసుకున్నారు. గ్రామంలో కొనసాగుతున్న అక్రమ నిర్మాణాలు, షెడ్లను ముందస్తుగా గుర్తించి నోటీసులు జారీచేశారు. వారినుండి ఎలాంటి స్పందన రాకపోవడంతో మంగళవారం ఎంపీవో వినూత్న ఆధ్వర్యంలో బంజర్ దొడ్డి స్థలం కబ్జా చేసి నిర్మించిన వాటిని పూర్తిగా పంచాయతి కార్యదర్శి గంగన్నతో



కలసి కూల్చివేయించారు. కీసర ప్రధాన చౌరస్తాలోని షెడ్డును, కీసరగుట్ట దారిలో మరొషెడ్డును జేసిబితో అలా కూల్చివేసినట్లు మామ అనిపించారు.

**తిరిగి నిర్మిస్తే చర్యలు కఠినమే....**

గ్రామాల్లో ఎలాంటి అనుమతులు లేకుండా నిర్మిస్తున్న భవన నిర్మాణాలు, షెడ్లకు సంబంధించి ఇప్పటికి నోటీసులు జారిచేయడం జరిగిందని వారిపై త్వరలోనే కూల్చివేతలు వుంటాయని మండల ఎంపీవో వినూత్న రెడ్డి తెలియజేశారు. సర్పంచ్ పాలకవర్గం నేటితో పదవీకాలం ముగిసిందనే విషయం ప్రజలందరూ గమనించాలన్నారు. అక్రమాలను ఎవరు ప్రోత్సాహించిన వారిపై కఠినమైన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. కూల్చివేతల కార్యక్రమంలో బిల్ కలెక్టర్లు బాల్ నర్సింహ, హసమ్, రాంబాబు లతో పలువురు సిబ్బంది పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేను విమర్శించే స్థాయిలేదు

– మీడియా సమావేశంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు రాజు



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న చౌదరిగూడ కాంగ్రెస్ నేతలు

చౌదరిగూడ, మేజర్ న్యూస్ (జనవరి 30) : షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌ను విమర్శించే స్థాయి బీఆర్ఎస్ నేతలకు లేదని కాంగ్రెస్ పార్టీ చౌదరిగూడ మండల అధ్యక్షులు రాజు అన్నారు. బీఆర్ఎస్ నేతల వ్యాఖ్యాలను ఖండిస్తూ మంగళవారం మీడియా సమావేశాన్ని ఏర్పాటు చేసి తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ.. తమ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కడిగిన ముత్యమని, ఆయనపై తప్పుడు వ్యాఖ్యాలు చేస్తే తగిన బుద్ధి చెబుతామన్నారు. చౌదరిగూడ మండలాన్ని ఏర్పాటు చేశారని, కానీ ప్రభుత్వ కార్యాలయాలకు సొంత భవనాలు అందుబాటులో లేకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఈ విషయమై ఎమ్మెల్యే ఇటీవల స్పందిస్తే ఆ విషయాన్ని పక్కదారి పట్టించేలా బీఆర్ఎస్ నేతలు తప్పుడు వ్యాఖ్యాలను చేస్తున్నారన్నారు. కాంగ్రెస్‌పార్టీ, ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ విషయంలో ఏమైనా వ్యాఖ్యాలు చేస్తే బజారులో బట్టలూడదీసి కొడతామని హెచ్చరించారు.

## రంగారెడ్డి జిల్లా కలెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన మేయర్ చిగిరింత పారిజాత రెడ్డి



బాలాపూర్ మేజర్ న్యూస్(జనవరి 30); కొంగరకలాన్ లోని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ ఆఫీసులో జిల్లా కలెక్టర్ శశాంక్ ను మర్యాదపూర్వకంగా బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్, తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి కలిసి పుష్పగుచ్చం అందజేసి అభినందనలు తెలిపారు. బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ అభివృద్ధికి సహకరించాలని అదనపు నిధులు కేటాయించేలా సహకరించాలని జిల్లా కలెక్టర్ శశాంక్‌ను ఆమె కోరారు.

# మణికొండ మున్సిపల్‌లో ఒంటెద్దు పోకడ

## ఆగ్రహం వ్యక్తం చేసిన కౌన్సిలర్లు

మణికొండ, మేజర్ న్యూస్ (జనవరి 30)ః మణికొండ మున్సిపల్‌లోని మున్సిపల్ పరిపాలనలో పారదర్శకత లోపించడంపై మున్సిపల్ కౌన్సిలర్లు కమిషనర్‌ని గట్టిగా ప్రశ్నించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కౌన్సిలర్లు మాట్లాడుతూ మున్సిపల్ చైర్మన్ నరేందర్ ఎమ్ ఎల్ ఎ గా పోటీ చేయడం వల్ల దాదాపు ఐయిదు నెలలుగా మీటింగ్ పెట్టకుండా మంగ ళవారం మీటింగ్ పెట్టి ఎ ఎజండాపై ఏ కౌన్సిలర్‌ను సంప్రదించకుండా మరియు టెబుల్ ఎజండా పైన కూడా ఏ కౌన్సిలర్‌కు సమాచారం ఇవ్వకుండా మీటింగ్ పెట్టడంతో ఒక్కసారిగా కౌన్సిలర్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. అత్యవసరమైన పనులకు ప్రాధాన్యత ఇవ్వకుండా అత్యవసరం లేని పనులకు ఎక్కువగా ప్రాధాన్యత ఇస్తున్నారని కౌన్సిలర్లు కమిషనర్‌కి ప్రశ్నించడం జరిగింది. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ ఈ సందర్భంగా మీటింగ్‌లో పెట్టిన ఎజెండాని తిరస్కరించి సాధ్యమైనంత తొందరలో



కౌన్సిలర్లను సంప్రదించి మళ్లీ మీటింగ్ పెట్టాలని, ఎజెండాలో అత్యవసరమైన పనులను పెట్టాలని కౌన్సిలర్లు కొరిన ట్లు ఆయన తెలిపారు. ఈ కర్యాక్రమంలో మున్సిపల్ కమిషనర్ పాల్గుణకుమార్, చైర్మన్ నరేందర్, వైస్ చైర్మన్ నరేందర్‌రెడ్డి, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచ్ రాజప్ప గౌడ్‌కు ఘనంగా పౌర సన్మానం



.సమావేశంలో మాట్లాడుతున్న గ్రామ సర్పంచ్ రాజప్ప గౌడ్

తాండూర్ రూరల్ మేజర్ న్యూస్ (జనవరి 30)ః నేటితో గ్రామ సర్పంచ్ ఐదు సంవత్సరాలు పూర్తి కావస్తున్న సందర్భంగా మండల వివిధ పార్టీల రాజకీయ నాయకులు, పంచాయతీ కార్యదర్శిలు,ఘనంగా పౌర సన్మానం కార్యక్రమం నిర్వహించారు మంగళవారం తాండూరు మండలం గౌతపూర్ గ్రామపంచాయతీ పాలకవర్గానికి పౌర సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ గ్రామ సర్పంచ్ రాజప్ప గౌడ్, ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా వివిధ రాజకీయ పార్టీల నాయకులు మాట్లాడుతూ గ్రామస్థాయి నుంచి మండల జిల్లా స్థాయి నాయకుడిగా అంచెలంచెలుగా ఎదిగి, గౌతాపూర్ గ్రామ సర్పంచ్ రాజప్ప గౌడ్ గౌరవించుకోవడం మనందరి బాధ్యత అన్నారు. కులమతాలకు అతీతంగా, అన్ని రాజకీయ పార్టీలు, ప్రజా, రైతు సంఘాలు సంయుక్తంగా సన్మానం చేశారు గతంలో మండల స్థాయి వైస్ ఎంపీపీగా, ఎంపీటీసీగా సర్పంచ్ గా, ఉపాధ్యాయులుగా విధులు నిర్వహించి గ్రామ ప్రజలను మన్నాలను సురగున్నారని పేర్కొన్నారు మండలంలో సీనియర్ రాజకీయ నాయకులుగా, విద్య వేత్తగా మంచి పేరు ప్రతిష్టలను సంపాదించుకున్న వ్యక్తికి సన్మానించడము ఈ సన్మానానికి మేము రావడం గర్వకారణం అని పేర్కొన్నారు గ్రామ సర్పంచ్ రాజప్ప గౌడ్ మాట్లాడుతూ గౌతాపూర్ గ్రామానికి నా వంతు కృషిగా నాకు చేతనైనంత వరకు అభివృద్ధి అనుకుంటున్నాను గ్రామ సర్పంచిగా నాకు ఐదు సంవత్సరాలు అవకాశం కల్పించిన మా గ్రామ ప్రజలకు పెద్దలకు,యువతకు, ప్రత్యేక వందనాలు అని పేర్కొన్నారు గత ఐదు సంవత్సరాలలో గ్రామ అభివృద్ధికి నా వంతు కృషి చేసినట్లు తెలిపారు, గ్రామంలో ఉన్న ప్రతి ఒక్కరికి న్యాయం



సమావేశంలో మాట్లాడుతున్న గ్రామ సర్పంచ్ రాజప్ప గౌడ్

చేయలేక పోవచ్చు అని గుర్తు చేశారు ఈ కార్యక్రమంలో జడ్పిటిసి గౌరీ మంజుల వెంకటేష్ వైస్ ఎంపీపీ స్వరూప వెంకట్రాంరెడ్డి, డిఎల్‌పిఓ శంకర్ నాయక్, ఎంపీడీవో సుదర్శన్ రెడ్డి, ఎంపీఓ రతన్ సింగ్, ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఎంపీటీసీల పోరం అధ్యక్షులు గౌతాపూర్ ఎంపీటీసీ నరేందర్ రెడ్డి, తాండూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జన్నే నాగప్ప, మాజీ తెలుగు యువత అధ్యక్షులు, పటేల్ రామ్ చందర్ రెడ్డి, నారాయణరెడ్డి, కోఆప్షన్ సభ్యులు శంషుద్దీన్, వీరేందర్ రెడ్డి, సంగప్ప, షబ్బీర్ హైమద్, దస్తప్ప,మహేందర్ రెడ్డి, చంద్ర వంచ వెంకటయ్య గౌడ్, షేక్ ఆసన్ పటేల్, విష్ణు, గౌడి వెంకటేష్,ఉపాధ్యాయులు సుశీల, గ్రామ మాజీ సర్పంచ్ సుజాత, ప్రజాప్రతినిధులు గ్రామ ప్రజలు, యువకులు పాల్గొన్నారు.



వివిధ శాఖల అధికారులు గ్రామ సర్పంచ్ను సన్మానిస్తున్న దృశ్యం

# దాదాపూర్ పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం



దోమ, మేజర్‌న్యూస్ (జనవరి 30)ః జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల దాదాపు పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవంకార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయునిగా వి. సుదర్శన్ జిల్లా విద్యాశాఖ అధికారిగా సృజన జిల్లా కలెక్టర్గా ముస్కాన్, మండల విద్యాశాఖ అధికారిగా అనిత వ్యవహరించారు. మిగతా పదవ తరగతి విద్యార్థులంతా ఉపాధ్యాయులుగా వ్యవహరించారు. ఈ సందర్భంగా విద్యార్థులు తన యొక్క వారి యొక్క అనుభవాలను విద్యార్థులతో పాఠశాల విద్యార్థులతో పంచుకున్నారు. ఉపాధ్యాయ వృత్తి చాలా కష్టతరంగా ఉంటుందని ఉపాధ్యాయులుగా వివరించడం వల్ల ఆ విషయం వాళ్లకు తెలిసిందని విద్యార్థులు వారి యొక్క మనోగదాన్ని తెలిపారు. అలాగే విద్యా వ్యవస్థలో ఉన్నటువంటి వివిధ రకాల సమస్యల గురించి వారి యొక్క అనుభవాన్ని పంచుకున్నారు. జీవితంలో వారికి ఉపయోగపడుతుందని అలాగే ఇది దీని స్ఫూర్తిగా తీసుకొని చాలామంది విద్యార్థులు భవిష్యత్తులో ఉపాధ్యాయులుగా సిరపడతామని వాళ్ళ యొక్క మనోభావాలను తెలిపారు కే. రాజు, భాను ప్రకాష్,ఈ స్వయం పరిపాలన దినోత్సవానికి సభాధ్యక్షులుగా ప్రధానోపాధ్యాయులు, శ్రీనివాస్, పాఠశాల ఉపాధ్యాయ బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా పౌరహక్కుల దినోత్సవం

- గ్రామాల్లో అవగాహన సదస్సులు
- ప్రభుత్వ పథకాలను వినియోగించుకోవాలి

ః అధికారులు, ప్రజాప్రతినిధులు



తాండూర్ రూరల్ మేజర్ న్యూస్ (జనవరి 30)ః పౌర హక్కుల దినోత్సవాన్ని పురస్కరించుకుని తాండూరు మండల పరిధిలోని అల్లాపూర్ గ్రామంలో మండల పౌర హక్కుల అధికారి గోవింద్ మంగళవారం అవగాహన సదస్సులు నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు గోవిందు,ఎస్ఐ మధుసూదన రెడ్డి పాల్గొని పౌరహక్కులపై ప్రజలకు అవగాహన కల్పించారు. ప్రజల రక్షణ కోసమే చట్టాలు ఉన్నాయని తెలిపారు. పౌరులు తమ హక్కులను కాపాడుకోవాలని సూచించారు. ఎస్సీ హాస్టళ్లలో ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలు, పరిసరాల శుభ్రత, సాదాబైనామా, కులవివక్ష, పోలీసుల సేవలు, పౌష్టికాహారంపై ప్రజలకు అవగాహన కల్పించారు. అంటరానితనాన్ని నిర్మూలించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పేర్కొన్నారు. రాజ్యాంగం కల్పించిన హక్కులను ప్రతి పౌరుడు వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నందిని యాదయ్య గౌడ్, పంచాయతీ కార్యదర్శి భవాని, రెవిన్యూ అధికారి జూనియర్ అసిస్టెంట్ బాబు, గ్రామ ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, ఆశ వర్కర్లు అంగన్వాడీ టీచర్లు ప్రజలు పాల్గొన్నారు.



# పారదర్శకంగా సంక్షేమ పథకాలు అందిస్తాం

## ఎమ్మెల్యే బి. మనోహర్ రెడ్డి




బషీరాబాద్ మేజర్ న్యూస్ (జనవరి 30)ః బషీరాబాద్ మండలం కొర్వీచెడ్ గ్రామంలో 97 మంది లబ్ధిదారులకు రూ. 97,11,252 విలువ గల కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి మరియు మండల ప్రజాప్రతినిధులతో కలిసి పంపిణీ చేసిన తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి, బషీరాబాద్ మండల సర్పంచ్‌లను, ఎంపీటీసీ లను సన్మానించారు. సర్పంచ్‌లు ఈ ఐదు సంవత్సరాల కాలంలో ప్రజలకు చేసిన సేవ ఎనలేనిది బషీరాబాద్ మండలం కొర్వీచెడ్ గ్రామంలో గ్రామ సర్పంచ్ శోభరాణి మండల జెడ్పీటీసీ శ్రీనివాస్ రెడ్డి ఏర్పాటు చేసిన సర్పంచ్‌లకు మరియు ఎంపీటీసీలకు సన్మాన కార్యక్రమంలో ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి, బుయ్యని సత్యనారాయణ రెడ్డి మండల ప్రజాప్రతినిధులు, నాయకులతో కలిసి పాల్గొని సన్మానించారు.

# నూతన గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి శంకుస్థాపన

## ఎమ్మెల్యే డాక్టర్ రామ్మోహన్ రెడ్డి



పూడూరు మేజర్ న్యూస్ (జనవరి 30)ః కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామాల అభివృద్ధికి కట్టుబడి ఉందని ఎమ్మెల్యే డాక్టర్ రామ్మోహన్ రెడ్డి అన్నారు. మండల పరిధిలోని మిట్ట కంకల్ గ్రామంలో మంగళవారం హైకోర్టు న్యాయవాది కడుమూరు ఆనందంతో కలిసి నూతన గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... 20 లక్షల ఎంజిఎన్ఆర్ఇజిఎస్ నిధులతో భావన నిర్మాణాన్ని చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శ్యాం కుమార్, సొసైటీ చైర్మన్ సతీష్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సురేందర్, ఎంపిటిసి ఆరిఫ్ ఖాన్, నాయకులు భగవాన్దాస్, శ్రీనివాస్ రెడ్డి, మొగ్రి బందయ్య, వివిధ గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఉద్దండపూర్‌లో ఊరడమ్మ జాతర



తాండూరు రూరల్, మేజర్‌న్యూస్ (జనవరి 30)ః మండల పరిధిలోని ఉద్దండాపూర్ గ్రామంలో మంగళవారం గ్రామ దేవత ఊరడమ్మ జాతర వైభవంగా సాగింది. గ్రామస్తులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం డప్పు వాయిధ్యాల మధ్య భోనాలతో ఊరేగింపు నిర్వహించారు. ఆలయం చుట్టు ప్రదక్షణలు నిర్వహించి నైవేధ్యాలు సమర్పించారు. వర్షాలు సమృద్దిగా కురిసి పంటలు బాగా పండాలని గ్రామ దేవతను గ్రామస్తులు మోక్కుకున్నారు.



# మాడ్గుల మండలాభివృద్ధికి సంపూర్ణ సహకారం అందిస్తా

- బ్రాహ్మణపల్లి, కొత్తబ్రాహ్మణపల్లి గ్రామాల్లో వివిధ అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవం - ముఖ్య అతిథిగా హాజరైన కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

- మండల కేంద్రంలో 90మంది లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి, షాదిముబారక్ చెక్కుల పంపిణీ



మాడ్గుల, మేజర్‌న్యూస్ (జనవరి 30): కల్వకుర్తి నియోజకవర్గంలో వెనుకబడ్డ ప్రాంతమైన మాడ్గుల మండలాభివద్ధికి తనవంతు సంపూర్ణ సహకారం అందిస్తానని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. గత ప్రభుత్వ హాయంలో శాసనమండలి సభ్యులుగా ఉండి వివిధ గ్రామాలలో ప్రజలకు మౌళిక వసతుల కల్పన, ప్రధాన సమస్యల పరిష్కారానికి శాయశక్తులా కృషిచేశానని , ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో నియోజకవర్గ ప్రజలంతా తనపై నమ్మకంతో మెజార్టీనిచ్చి శాసనసభ్యులుగా గెలిపించినందున ప్రజల నమ్మకాన్ని కాపాడుకునేందుకు కృతనిశ్చయంతో పనిచేస్తానని ఆయన పేర్కొన్నారు. మాడ్గుల మండలం బ్రాహ్మణపల్లి గ్రామం నుండి ఆర్కపల్లికి వెళ్ళే రహదారిలో వాగుపై వంతెన నిర్మాణానికి భూమిపూజ, వైకుంతధామానికి ప్రారంభోత్సవ కార్యక్రమాలను ఆ గ్రామ సర్పంచ్ పులికంటి లక్ష్మయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల కాంగ్రెస్ అధ్యక్షులు భట్టు కిషన్‌రెడ్డి, జడ్పిటిసి గౌరవరం ప్రభాకర్‌రెడ్డి, ఎంపిపి గౌరవరం పద్మారెడ్డి, మాజీ ఎంపిపిలు సూధిని రాంరెడ్డి, అన్నెపాక జంగయ్య, ఎంపిటిసిల ఫోరమ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్త పాండుగౌడ్, మాడ్గుల ఎంపిటిసి పులికంటి లక్ష్మిలక్ష్మయ్య, సుద్ధపల్లి సర్పంచ్ యాచారం వెంకటేశ్వర్లుగౌడ్, కలకొండ సర్పంచ్ గొర్రె రవీందర్‌రెడ్డి, మాడ్గుల ఉపసర్పంచ్ అన్నెపాక (మిద్దె) రాములు, కాంగ్రెస్ నేతలు సూధిని కొండల్‌రెడ్డి, సూధిని శ్రీనివాస్‌రెడ్డి, మాజీ సర్పంచ్‌లు కాట్ల యాదయ్యగౌడ్, గ్యార నర్సింహ్మ, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు గాదెమోని దళపతిగౌడ్, ఉపాధ్యక్షులు గజ్జె సత్యంగౌడ్, ఇర్విన్ గ్రామకమిటి అధ్యక్షులు మామిడి శివగౌడ్, ఉపాధ్యక్షులు బద్ధి సైదులు,బ్రాహ్మణపల్లి గ్రామకమిటి అధ్యక్షులు రాజమోని అంజియాదవ్,నల్లజెర్వు కాంగ్రెస్ నాయకులు వద్దేపల్లి నవీన్‌గౌడ్, బ్రాహ్మణపల్లి కాంగ్రెస్ నాయకులు సిరగోని సత్యంయాదవ్, జెల్ల కొండల్‌యాదవ్, జెల్ల యాదయ్యగౌడ్ ( సి.ఎం), వెంకటయ్యగౌడ్, చంద్రయ్యగౌడ్, జెల్ల రమేష్‌గౌడ్, పులికంటి చింటు, రేవంత్‌మిత్రమండలి మండలాధ్యక్షులు జింకల భాస్కర్, వివిధ గ్రామాల కాంగ్రెస్, యూత్ కాంగ్రెస్ నాయకులతో కలిసి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా వాగుపై వంతెన నిర్మాణానికి భూమిపూజ నిర్వహించిన అనంతరం వైకుంతధామాన్ని ప్రారంభించారు. అనంతరం ఆర్కపల్లి గ్రామంలో నిర్వహిస్తున్న ఉర్సు పండుగ ఉత్సవాలకు హాజరైన తదుపరి కొత్త బ్రాహ్మణపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రామపంచాయతి భవనాన్ని మండల కోఆప్షన్ సభ్యులు తుమ్మ జోజిరెడ్డి, మాజీ ఎంపిపి దుగ్గింపూడి మర్రెడ్డి, మాజీ కోఆప్షన్ సభ్యులు చిన్నపురెడ్డి,ఆయా గ్రామాల సర్పంచ్‌లు, మండల ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నేతలతో కలిసి ప్రారంభించారు. అనంతరం మండల కేంద్రంలోని వాసవి ఫంక్షన్‌హాల్లో తహసీల్దార్ నిరంజన్‌రావు ఆధ్వర్యంలో నిర్వహించిన కళ్యాణలక్ష్మి, షాదిముబారక్ పథకాల లబ్ధిదారులకు ఎమ్మెల్యే చేతులమీదుగా చెక్కులు పంపిణీ గావించారు. అంతకుముందు మండల పరిధిలోని నల్లవారిపల్లి గ్రామంలో గీతాకార్మికుడు జెల్ల తానయ్యగౌడ్ మృతదేహాన్ని సందర్శించి గౌడసంక్షేమ సంఘం మండల అధ్యక్షులు గౌని నర్సింహ్మగౌడ్, మండల ప్రజాప్రతినిధులు , కాంగ్రెస్ నేతలతో కలిసి నివాళులర్పించారు. అనంతరం మృతుడి కుటుంబీకులకు ఆయన 5వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఆయా గ్రామాలలో నిర్వహించిన కార్యక్రమంలో వివిధ గ్రామాల సర్పంచ్‌లు, కాంగ్రెస్, యువజన కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



## నూతన భవన నిర్మాణాలను పరిశీలించిన బడంగ్‌పేట్ మేయర్ పారిజాత



బాలాపూర్ మేజర్ న్యూస్(జనవరి 30); 28వ డివిజన్లో నూతనంగా ఏర్పాటు అవుతున్న పాఠశాల భవన నిర్మాణ పనులను బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి మంగళవారం నాడు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... తక్షణమే పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 20 వ డివిజన్ కార్పొరేటర్ పెద్ద బావి సుదర్శన్ రెడ్డి, 23 వ డివిజన్ కార్పొరేటర్ రాళ్ల గూడెం సంతోషి శ్రీనివాసరెడ్డి, ఇంజనీరింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఆస్పత్రికి వెళ్లిన భార్య,భర్తలు అదృశ్యం



జల్ పల్లి, మేజర్ న్యూస్ (జనవరి30):చికిత్స కోసం ఆస్పత్రికి వెళ్లిన భార్యాభర్తలు ఇద్దరు అదృశ్యమైన సంఘటన పహాడీ షరీఫ్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం. బాలాపూర్ మండల్ జల్ పల్లి గ్రామం వాది ఇ ముస్తఫా కు చెందిన రెహనా బేగం కుమారుడు మహమ్మద్ ఫిరోజ్ వయస్సు 24 సంవత్సరాలు, క్లాత్ స్టోర్ లో పని చేస్తున్నాడు. నెల రోజుల క్రితం 21 సంవత్సరాల సైదా అమ్రిన్ తో వివాహం జరిగింది. ఈనెల 29న సుమారు 7:గంటల సమయంలో ఆమె కుమారుడు ఫిరోజ్ అతని భార్య అమ్రిన్ ఏఎంసి ఆసుపత్రికి వెళ్తున్నామని చెప్పి ఇంటి నుండి వెళ్లారు. కానీ వారు ఇంతవరకు ఇంటికి తిరిగి రాలేదు. తన కొడుకు ఫోన్ నెంబర్ కి కాల్ చేయగా ఫోన్ స్విచ్ ఆఫ్ అని చూపిస్తుంది. దానిపై ఆమె చుట్టుపక్కల ప్రాంతాలలో బంధువులలో సోదాలు చేసిన ఫలించలేదు. కావున తగు చర్యలు తీసుకోవాలని రెహనా బేగం పహాడీ షరీఫ్ పోలీసులకు ఫిర్యాదు చేశారు.ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# 16న దేశవ్యాప్త గ్రామీణబంద్‌ను జయప్రదం చేయండి

- రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి బి. మధుసూదన్ రెడ్డి
-సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు జగదీష్
-వృత్తి దారుల సంఘం రాష్ట్ర నాయకులు పగడాల యాదయ్య



మంచాల, మేజర్ న్యూస్ (జనవరి 30) : కేంద్రంలోని బిజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక, మతతత్వ విధానాలకు వ్యతిరేకంగా ఫిబ్రవరి 16న ప్రజాసంఘాల ఆధ్వర్యంలో చేపట్టిన కార్మిక గ్రామీణ బంద్‌ను జయప్రదం చేయాలని రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి బి. మధుసూదన్ రెడ్డి, వృత్తి దారుల సంఘం రాష్ట్ర నాయకులు పగడాల యాదయ్య పిలుపునిచ్చారు. మంగళవారం జాపాల గ్రామంలో గ్రామీణ బంద్‌ను విజయవంతం చేయాలని కోరుతూ ఇంటింటికి కరపత్రం ఇచ్చి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతు కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలను అమలుచేస్తున్న కేంద్ర పాలకుల మొండివైఖరి నశించాలన్నారు. చారిత్రాత్మక రైతు ఉద్యమ సమయంలో ప్రధానమంత్రి నరేంద్రమోడీ లిఖితపూర్వకంగా ఇచ్చిన హామీలను అమలు చేయాలన్నారు. దశాబ్ద కాలంలో కేంద్ర పాలకుల పాలనలో పేదరికం పెరిగిపోయిందని, నిరుద్యోగ సమస్య, అధిక ధరలు విపరీతంగా పెరిగాయన్నారు. ప్రజల సంపదను ప్రైవేట్ కార్పోరేట్ శక్తులకు ధారదత్తం చేయడానికి కంకణం కట్టుకున్నారని ఆరోపించారు. కార్మిక చట్టాలను నాలుగు కోడ్‌లుగా మార్చి అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వం చూస్తుందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు రావుల జంగయ్య, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు ఎన్ శ్యాంసుందర్,



సిఐటీయూ మండల కన్వీనర్ పోచమోని కృష్ణ, రైతు సంఘం మండల అధ్యక్షుడు శేఖర్ రెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి కాళ్ల జంగయ్య, జిల్లా నాయకులు యాట జగన్, డివైఎఫ్ఐ జిల్లా మాజీ కార్యదర్శి సిలివేరు రాజు, నాయకులు పాపిరెడ్డి, భాస్కర్, ఆవాజ్ నాయకులు రజాక్ పాష, రహూఫ్, మత్స్య కార్మిక సంఘం నాయకులు పాండు, ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మా గాంధీకి నివాళులర్పించిన కాంగ్రెస్ నాయకులు



జల్ పల్లి, మేజర్ న్యూస్ (జనవరి30):మహాత్మా గాంధీజి వర్ధంతి సందర్భంగా ఆ మహాత్ముని మహోన్నత చరిత్రను తరిస్తూ మంగళవారం కాంగ్రెస్ భవన్ లో గాంధీజీ చిత్రపటానికి నివాళులర్పించారు తెలంగాణ చేనేత విభాగం జనరల్ సెక్రెటరీ అంకం శ్రీనివాస్, రంగారెడ్డి జిల్లా చేనేత విభాగం అధ్యక్షుడు మసన రవికుమార్. ఈ సందర్భంగా మాట్లాడుతూ. సత్యం అహింస గాంధీ నమ్మే సిద్ధాంతా మూలాలని, అన్యాయాలకు సహాయ నిరాకరణ, సత్యాగ్రహం అతని ఆయుధాలని కొనియాడారు. ఒక్క రక్తపు బొట్టు చిందకుండా శాంతియుతంగా స్వాతంత్ర్యం తీసుకువచ్చిన ఘనత గాంధీజీది అని అన్నారు. ఈ కార్యక్రమంలో గూడూరు శ్రీనివాస్ నేత, తలాటి రమేష్ నేత,అశోక్ నేత, ఆలే నరేందర్ నేత, సంగిశెట్టి సత్య సాయిబాబా నేత, సంగెపు రమేష్ నేత, మాచర్ల రాజు నేత, కర్నాటి లింగయ్య నేత తదితరులు పాల్గొన్నారు.

# ఏయూలో తేజస్ 2కె24 ఇంజనీరింగ్ ఎక్స్పో ప్రారంభం



ఘట్‌కేసర్, మేజర్ న్యూస్(జనవరి, 30):అనురాగ్ యూనివర్సిటీలో తేజస్-2కె24 ఇంజనీరింగ్ ఎక్స్పో ప్రారంభించారు. ఇందులో విద్యార్థులు 140 వినూత్న మరియు సామాజిక ప్రభావ ప్రాజెక్టులు, ఉత్పత్తులతో ఒక ఇంజనీరింగ్ ఎక్స్పో నిర్వహించారు. ప్రభుత్వ మరియు ప్రైవేట్ పాఠశాలల నుండి అనేక మంది విద్యార్థులు ఆవిష్కరణలను చూడటానికి మరియు ప్రేరణ పొందేందుకు ఆహ్వానించారు. అనురాగ్ యూనివర్సిటీ ఛాన్సలర్ డాక్టర్ యు.బి. దేశాయ్ మరియు అనురాగ్ విద్యా సంస్థల గ్రూప్ చైర్మెన్, ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్రెడ్డి, సీఈఓ ఎస్. నీలిమ, రిజిస్ట్రార్ డాక్టర్ బాలాజీ ఉట్ల ఇతరులు పాల్గొన్నారు. ఈసందర్భంగా ఛాన్సలర్ యు.బి. దేశాయ్ మాట్లాడుతూ ఆవిష్కరణలకు అనుభవపూర్వకమైన అభ్యాసం చాలా ముఖ్యమైనదన్నారు. 30శాతం అభ్యాసం మాత్రమే తరగతి గదిలో జరుగుతుందని మరియు తరగతి గది వెలపల బ్యాలెన్స్ జరుగుతుందని తెలిపారు. భారత్లో అట్టడుగు స్థాయి సవాళ్లు ఉన్నాయని వాటిని అర్థం చేసుకుని పరిష్కారాలతో ముందుకు రావాలన్నారు. ప్రొఫెసర్ విలియమ్స్ ఎప్పుడూ ఆలోచించడం మరియు ఊహించడం జరగాలన్నారు. గొప్ప ఆలోచనలు ఎక్కడైనా ఎప్పుడైనా రావచ్చన్నారు.

# అన్నారంలో పౌర హక్కుల దినోత్సవం



పౌర హక్కులపై అవగాహన కల్పిస్తున్న సర్పంచ్ టి.అనిత

కొడంగల్, మేజర్ న్యూస్ (జనవరి 30): కొడంగల్ మండలంలోని అన్నారం గ్రామంలో మంగళవారం గ్రామ సర్పంచ్ టి.అనితాపకీరప్ప ఆధ్వర్యంలో పౌర హక్కుల దినోత్సవం నిర్వహించారు. సర్పంచ్, అధికారులు మాట్లాడుతూ రాజ్యాంగం కల్పించిన హక్కులు, చట్టాలపై పౌరులు పూర్తి అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. బాల్య వివాహాల నిర్మూలన ప్రతీ ఒక్కరి బాధ్యత అన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ సంక్షేమం గురించి, బాల్య వివాహాలు, బాల కార్మికులు, అంటరానితనం తదితర అంశాలపై గ్రామస్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో పాండు, ఎంపీవో శ్రీనివాస్, ఏఎస్ఐ బాల కిషన్, రెవెన్యూ సిబ్బంది, అంగన్‌వాడీ, ఆశా కార్యకర్తలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# నారాయణ అమిత్ మాలెం పాటికి వీడ్కోలు



ధారూర్, మేజర్ న్యూస్ (జనవరి 30)ః మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో మంగళవారం నారాయణ అమిత్ మాలెం పాటి కి ఎంపీడీవో చెన్నారెడ్డి ఆధ్వర్యంలో వీడ్కోలు సమావేశం నిర్వహించారు. గత కొంతకాలంగా ఎంపీడీవోగా నారాయణ అమిత్ మాలెం పాటి ట్రైనీ కలెక్టర్ ట్రైనింగ్ లో భాగంగా బాధ్యతలు స్వీకరించి కొంతకాలం పనిచేసి మండలం నుండి వెళుతున్న సందర్భంగా ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనకు శాలువాలు పూలమాలలతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో మండల తహసిల్దార్ భువనేశ్వర్,డిటి విజయ్ కుమార్,ఎంపీఓ షఫీఉల్లాఖాన్ పంచాయతీ కార్యదర్శులు ఎన్ఆర్ ఈజియ స్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయం వద్ద ఘనంగా అన్నదానం



శామీర్ పేట, మేజర్ న్యూస్ (జనవరి,30) : శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయం వద్ద ఘనంగా అన్నదానం జరిగింది. మంగళవారం మండల కేంద్రం శామీర్ పేట లోని శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇందులో భాగంగా అల్వాల్ ప్రాంతానికి చెందిన దంటకట్ల నిహాల్ పుట్టినరోజు సందర్భంగా వారి తల్లిదండ్రులు దంటకట్ల సురేష్- జయంతి దంపతులు, వారి కుటుంబ సభ్యులు అన్నదానం కు రూ. 7000 అందజేశారు. అలాగే తూంకుంట కు చెందిన సోమేశ్వరరావు- రజనీ దంపతులు రవ్వ స్వీటును అమ్మవారికి నైవేద్యం సమర్పించి భక్తులకు వితరణ చేశారు. ఉమ్మడి శామీర్ పేట మండలం కు చెందిన భక్తులు, రాజు రహదారిపై వెళ్లే భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అన్న ప్రసాదం స్వీకరించారు.



# మహాత్మా గాంధీ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

## అవుశాపూర్ గ్రామ ప్రథమ పౌరురాలు ఏనుగు కావేరి మచ్చేందర్ రెడ్డి



ఘట్‌కేసర్, మేజర్ న్యూస్(జనవరి, 30):మహాత్మా గాంధీ ఆశయసాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అవుశాపూర్ గ్రామ ప్రథమ పౌరురాలు ఏనుగు కావేరి మచ్చేందర్ రెడ్డి అన్నారు. మంగళవారం గాంధీజీ వర్ధంతిని పురస్కరించుకొని గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలోని గాంధీజీ విగ్రహానికి ఎంపీపీ ఏనుగు సుదర్శన్ రెడ్డితో కలిసి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కావేరి మచ్చేందర్ రెడ్డి మాట్లాడుతూ గాంధీజీ కలలుగన్న స్వరాజ్యన్ని సాధించుకున్నామని, ఆయన పోరాట ఫలితమే మనం ఆస్వాదిస్తున్నామని చెప్పారు. బాపూజీ ఆత్మకథ పుస్తకాన్ని ప్రతి ఒక్కరూ చదవాలని కోరారు. అహింసా మార్గాన్ని ఎంచుకొని నిత్యజీవితంలో సత్యం పలకాలన్నా రు. వ్యక్తిగత జీవితంలో, అధికారిక విధుల్లో గాంధీజీ సూత్రాలు పాటించాలని సూచించారు. కార్యక్రమంలో నాయకులు ఏనుగు మచ్చేందర్ రెడ్డి, పెద్దోళ్ల సాయిలు, గడీల వెంకటేష్, గుమ్మడి ప్రవీణ్, చిలక మారి మహేష్ ఉన్నారు.

# అభివృద్ధిని పరుగులు పెట్టిస్తాం

## మున్సిపల్ ఫ్లోర్ లీడర్ అర్ధ. సుధాకర్ రెడ్డి



వికారాబాద్ మేజర్‌న్యూస్ (జనవరి 30)ః వికారాబాద్ మున్సిపల్ లోని 18, 21, 30వ వార్డుల్లో తెలంగాణ శాసనసభాపతి, వికారాబాద్ శాసనసభ్యులు గడ్డం. ప్రసాద్ కుమార్ ఆదేశాల మేరకు వికారాబాద్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ అర్ధ. సుధాకర్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ చిగుళ్లపల్లి మంజులరమేష్‌లు మున్సిపల్ అధికారులతో కలిసి వారు పర్యటించారు. వివిధ అభివృద్ధి పనులకు నిధుల కేటాయింపు విషయంపై వార్డు కౌన్సిలర్లు మరియు కాంగ్రెస్ నాయకులతో చర్చించారు. ఈ కార్యక్రమంలో నాయకులు లక్ష్మణ్, యువ నాయకుడు.శ్రీనివాస్ ముదిరాజ్,బుచ్చయ్య, రెడ్యానాయక్, రంగరాజ్, వెంకటేష్, రమేష్,విజయ్ కుమార్ పాల్గొన్నారు.

## పౌర హక్కులు, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ

# చట్టంపై అవగాహన కలిగి ఉండాలి



యాలాల్, మేజర్‌న్యూస్ (జనవరి 30)ః యాలాల మండలం :పరిధిలోని మంగళవారం అచ్యుతపూర్ గ్రామంలో ఆర్ఐ నారాయణ రెడ్డి ఆధ్వర్యంలో పౌర హక్కుల దినోత్సవాన్ని నిర్వహించి ప్రజలకు రాజ్యాంగం ద్వారా కల్పించిన పౌర హక్కులపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలలి అన్నారు. ప్రజలు పౌర హక్కులు,ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టంపై అవగాహన కలిగి ఉండాలనిఒకరు ఇంకొకరిపై వివక్ష చూపితే చట్టరీత్యా నేరం అవుతుంది అన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ... రాజ్యాంగం ద్వారా కల్పించిన పౌర హక్కులపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని హక్కులకు ఎలాంటి భంగం కలిగినా చట్టపరమైన చర్యలు చేపట్టి హక్కుల సాధనకు కృషి చేయాలన్నారు. అనంతరం గ్రామసభ నిర్వహించారు. కార్యక్రమ ంలో ఆర్ఐ నారాయణ రెడ్డి ఎస్ఐ శంకర్, ఎస్సీ ఎస్టీ హాస్టల్ వెల్ఫేర్ అధికారి వీరన ఒదం మధుసూదన్‌రెడ్డి, వార్డు సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# మండల అభివృద్ధికి నిధులు ఇవ్వండి

- కో ఆప్షన్ సంఘం జిల్లా అధ్యక్షుడు అక్బర్ బాబా
- ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డిని కలిసి వినతిపత్రం



వినతి పత్రం అందజేస్తున్న దృశ్యం

యాలల్, మేజర్‌న్యూస్ (జనవరి 30)ః తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డిని క్యాంపు కార్యాలయంలో మండల నాయకుల తో కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత ప్రభుత్వం నిర్లక్ష్యం వల్ల లక్ష్మినారాయణపూర్ నుంచి యాలాల,చెన్నారం నుంచి పగిడిపల్లి మీదుగా నాగారం,జుంటుపల్లి నుంచి రామస్వామి కొడంగల్ మెయిన్ రోడ్డు వరకు రోడ్డు వెంటనే మరమ్మతులు చేయాలని కోరారు వివిధ గ్రామాలను అభివృద్ధి పథంలో నడిపించాలని కో ఆప్షన్ సంఘం జిల్లా అధ్యక్షులు అక్బర్ బాబ,అడగగా సానుకూలంగా స్పందించినారుక్యాంపు కార్యాలయంలో సీనియర్ నాయకులు కె హన్మంత్ ముదిరాజ్,రాపోల్ నాగయ్య, గంతల్ ఆహేమద్, మొయిజ్, అంజిలయ్య,నవీన్, పాల్గొన్నారు.

# గీతకార్మికుడు తానయ్యగౌడ్‌కు గౌడసంక్షేమ సంఘం నేతల నివాళి

★మృతుడి కుటుంబీకులకు గౌడ సంఘం గ్రామకమిటీ రూ.5వేలు, తాలుకా కమిటీ రూ. 5వేలు మొత్తంగా 10వేల రూపాయల ఆర్థిక సహాయం



మాడ్గుల, మేజర్‌న్యూస్ (జనవరి 30): మాడ్గుల మండలం నల్లవారిపల్లి గ్రామానికి చెందిన గీతా కార్మికులు జెల్ల తానయ్యగౌడ్ (59) మంగళవారం తెల్లవారుజామున కల్లుగీతకు వెళ్ళి గుండెపోటుకు గురై మృతిచెందారు.

ఈమేరకు విషయం తెలుసుకున్న గౌడసంక్షేమ సంఘం మాడ్గుల మండల అధ్యక్షులు గౌని నర్సింహ్మగౌడ్ నల్లవారిపల్లి గ్రామానికి చేరుకొని విషయాన్ని గౌడ సంఘం తాలుకా అధ్యక్షులు చుక్క అల్లాజిగౌడ్, గౌడ సంఘం తాలుకానాయకులు, ఎంపిటిసిల ఫోరమ్ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్త పాండుగౌడ్, గౌడ సంఘం నాయకులకు సమాచారం అందించారు. దీంతో నియోజకవర్గంలోని వివిధ గ్రామాల గౌడసంఘం నాయకులతో కలిసి వారు నల్లవారిపల్లికి చేరుకొని గీతాకార్మికుడు జెల్ల తానయ్యగౌడ్ మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మృతుడి కుటుంబీకులను పరామర్శించి గౌడసంక్షేమ సంఘం తాలుకా కమిటి అధ్వర్యంలో 5వేల రూపాయలు, నల్లవారిపల్లి గ్రామ కమిటీ ఆధ్వర్యంలో 5వేల రూపాయలు మొత్తంగా 10వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని తానయ్యగౌడ్ కుటుంబీకులకు అందజేశారు. మృతుడికి భార్య, ముగ్గురు కుమారులు ఉన్నారు. తానయ్యగౌడ్‌కు నివాళులర్పించి కుటుంబీకులకు ఆర్థిక సహాయం అందజేసినవారిలో గౌడసంఘం నల్లవారిపల్లి గ్రామ కమిటీ అధ్యక్షులు గజ్జె కృష్ణయ్యగౌడ్, నియోజకవర్గంలోని వివిధ మండలాల గౌడ సంఘం నాయకులు గంగా రవికుమార్ గౌడ్, బాలమోణి మహేష్ గౌడ్, యాదయ్యగౌడ్, మారపాకుల వెంకటనారాయణగౌడ్, మారపాకుల వెంకటయ్యగౌడ్, బాలమోని మల్లేష్ గౌడ్, గౌని వెంకటయ్య గౌడ్ తదితరులున్నారు.

# సి.ఎం రేవంత్‌పై నిరాధార ఆరోపణలు చేసిన కేటిఆర్ క్షమాపణలు చెప్పాలి

## - డిసిసి అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్‌రెడ్డి



కడ్తాల్, మేజర్‌న్యూస్ (జనవరి 30): తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డిపై అసభ్యకర వ్యాఖ్యలు, నిరాధార ఆరోపణలు చేసిన బిఆర్ఎస్ నేత కేటిఆర్ తక్షణమే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి, కాంగ్రెస్ ప్రభుత్వానికి క్షమాపణలు చెప్పాలని డిసిసి అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్‌రెడ్డి డిమాండ్ చేశారు.ఏకపక్ష విధానాలు, అహంభావధోరణితో వ్యవహరించిన బిఆర్ఎస్‌కు ప్రజలు తగిన గుణపాఠం చెప్పి కాంగ్రెస్‌కు అధికారమిస్తే జీర్ణించుకోలేని కేటిఆర్ నిందారోపణలకు దిగడాన్ని కాంగ్రెస్ శ్రేణులే కాదు తెలంగాణ సమాజం గర్హిస్తుందని ఆయన విమర్శించారు. సి.ఎం రేవంత్‌రెడ్డిపై మాజీ మంత్రి, బిఆర్ఎస్ నేత కేటిఆర్ అసభ్యకర, నిరోధారమైన వాఖ్యలు చేశారంటూ మండిపడుతూ మంగళవారం కడ్తాల్ మండల కేంద్రంలో కాంగ్రెస్ నాయకులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి అనుకూలంగా, మాజీ మంత్రి కేటిఆర్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ స్థానిక జాతీయ రహదారిపై దిష్టిబొమ్మ దగ్ధం చేశారు.ఈ సందర్భంగా డిసిసి అధికార ప్రతినిధి శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై కేటిఆర్ చేసిన అనుచిత వ్యాఖ్యలను వెంటనే వెనక్కి తీసుకొని క్షమాపణ చెప్పాలని, లేనిపక్షంలో కాంగ్రెస్ శ్రేణుల ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై మాట్లాడేముందు నోరు అదుపులో పెట్టుకోవాలని ఆయన హితవుపలికారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల తర్వాత తెలంగాణలో బిఆర్ఎస్ కనుమరుగు కావడం ఖాయమని, ప్రజలంతా కాంగ్రెస్ వైపే ఉన్నట్లు శ్రీనివాస్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో డిసిసి ప్రధాన కార్యదర్శి బీక్య నాయక్, మండల కోఆప్షన్ సభ్యులు ం.డి జహంగీర్‌బాబా, కాంగ్రెస్ నాయకులు లక్ష్మయ్య, భాస్కర్‌రెడ్డి, హన్మ నాయక్, సత్యం, జహంగీర్ అలీ, యాదయ్య, మల్లయ్య, రామకృష్ణ, శ్రీను, సజ్జన్‌లాల్, అశోక్, క్యామ రాజేష్, ఇమ్రాన్ బాబా, రాజేందర్, ఎర్రోళ్ల శ్రీకాంత్, బోసు రవి, ప్రవీణ్ గౌడ్, చంద్రశేఖర్, శరత్, భాస్కర్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# సర్వే నెంబర్ 65లో అక్రమార్కుల కబ్జాలు



## - అర్ధరాత్రి కంటైనర్లతో కబ్జాలకు యత్నం
## - అడ్డుకున్న ఖానాపురం గ్రామస్తులు
## - పోలీసు, రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు

గండిపేట్, మేజర్‌న్యూస్ (జనవరి 30) : దాదాపు 300 కోట్ల విలువైన సర్కారు భూమి కబ్జా చేసినందుకు కొంతమంది ప్రైవేట్ వ్యక్తులు కబ్జాలకు యత్నిస్తున్నారని మాజీ ఎంపీపీ తలారి మల్లేష్ అన్నారు. సుమారు వందేళ్ల క్రితం నిర్మించిన శ్రీ సంకట హనుమాన్ దేవాలయం భూములను సైతం అక్రమార్కులు కబ్జా చేసేందుకు ప్రయత్నిస్తుండటంతో మంగళవారం ఖానాపూర్ గ్రామస్తులు మూకుమ్మడిగా తరలివెళ్లి కబ్జాలకు అడ్డుకున్నారు. గత కొన్ని రోజులుగా ఖానాపురం గ్రామానికి చెందిన సర్వే నెంబర్ 65 లో ప్రైవేట్ వ్యక్తులు విలువైన సర్కారు భూములను రాత్రి పూట కబ్జా చేసేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. ఇందులో భాగంగా చారిత్రాత్మక సంకట హనుమాన్ దేవాలయాలని చెందిన భూమిని సైతం రాత్రిపూట కబ్జా చేసి అక్కడ పెద్ద పెద్ద కంటైనర్లను ఏర్పాటు చేశారన్నారు. ఇదే విషయమే గతంలో రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేయగా పట్టించుకోకపోవడంతో అప్పట్లో గ్రామస్తులు అంత కలిసి కబ్జాలను తొలగించారన్నారు. అయినా అక్రమదారులు మార్పులు లేకుండా తిరిగి పెద్ద పెద్ద కంటైనర్లను ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేయడంపై గ్రామస్తులు తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇంతకు ముందు సదరు కబ్జాదారులు వద్ద ఏమైనా కాగితాలు ఉంటే తీసుకురావాలని కోరగా వాళ్ల ముఖం చాటేయడంతో వారిపై చట్టపరమైన తీసుకోవాలంటూ నార్సింగి ఏసీపీ లక్ష్మీనారాయణను కలిసి ఫిర్యాదు చేశారు. అక్రమదారులు తమపై అక్రమంగా కేసులు బనాయించి భయభ్రాంతులకు గురి చేస్తున్నారు. సర్కారు భూమిని కాపాడాల్సిన రెవెన్యూ అధికారులు కిమ్మనకపోవడంపై అనేక అనుమానం వ్యక్తం అవుతున్నాయి. రెవెన్యూ రికార్డులన్ని సర్కారు భూమిగా చెబుతున్నప్పటికీ అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. ఇదే విషయమై త్వరలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కలిసి గ్రామస్తులంతా విన్నవిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ జీ.అమరేందర్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మెన్ టి.కృష్ణ, మాజీ సర్పంచ్ నర్సింహ్మ, బీజేపీ ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు దుద్దాల లక్ష్మీనారాయణ, గండిపేట్‌మండల బీజేపీ అధ్యక్షుడు భిక్షపతి యాదవ్, మాజీ అధ్యక్షుడు నాగేష్ యాదవ్, ఆలయ కమిటీ అధ్యక్షుడు వెంకటేష్ యాదవ్, ఉపాధ్యక్షుడు విఠల్‌రెడ్డి, మాచర్ల రాజు, నాయకులు సురేష్, రాములు, సందీప్‌రెడ్డిలు ఉన్నారు.

# విద్యార్థులు క్రమశిక్షణతో మెలగాలి

## -ప్రధాన కార్యదర్శి యోగేష్ ప్రభు





చేవెళ్ల, మేజర్‌న్యూస్(జనవరి 30) : విద్యార్థులు క్రమశిక్షణతో మెలగాలని శ్రీవారి తిరుమల మహాపాదయాత్ర కేంద్ర బృందం ప్రధాన కార్యదర్శి యోగేష్ ప్రభు అన్నారు. లక్షసాధన ఫౌండేషన్ ఆధ్వర్యంలో చేపట్టిన తిరుమల శ్రీవారి మహాపాదయాత్ర మంగళవారం చేవెళ్ల పట్టణానికి చేరుకుంది. ఈసందర్భంగా భక్తులు వారికి ఘనంగా స్వాగతం పలికారు. అయ్యప్ప దేవాలయం ఆవరణలో 27ఔషధ గుణాలు కలిగిన మొక్కలను నాటారు. అనంతరం వివేకానంద కళాశాలలో యాత్రనుద్దేశించి విద్యార్థులతో మాట్లాడారు. గోవు గోవిందుడు, గీతలను రక్షించుకోవాలని, ఏ నామంతో కొలిచిన భగవంతుడు ఒక్కడే అన్నారు. తల్లిదండ్రులు, గురువులను పూజించాలని తెలిపారు. అనంతరం పెద్ద పూజారి గట్టు రంగనాథచార్యులు విద్యార్థులకు మంగళ శాసనాలు చేశారు. అదేవిధంగా అయ్యప్ప దేవాలయం ఆవరణలో (నక్షత్రవనం) 27ఔషధ గుణాలు కలిగిన మొక్కలను నాటారు. ఈకార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ జైపాల్‌రెడ్డి,లక్షసాధన ఫౌండేషన్ అధ్యక్షురాలు ప్రభాకర్‌రెడ్డి, శ్రీనివాస్, ఇంద్రసేనారెడ్డి, తిరుపతిరెడ్డి, శివస్వాములు తదితరులు ఉన్నారు.

## మృతిచెందిన కాంగ్రెస్ కార్యకర్త కుటుంబానికి నవీన్‌గౌడ్ ఆర్థిక సహాయం



మాడ్గుల, మేజర్‌న్యూస్ (జనవరి 30): మాడ్గుల మండలం నల్లజెర్వు గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ కార్యకర్త కట్ట రాములు గతకొంత కాలంగా అనారోగ్యంతో బాదపడుతూ ఈనెల 27న మృతిచెందారు. ఈ మేరకు విషయం తెలుసుకున్న కాంగ్రెస్ నాయకులు వడ్డేపల్లి నవీన్‌గౌడ్ మంగళవారం స్థానిక నాయకులతో కలిసి మృతుడి కుటుంబీకులను పరామర్శించి ఓదార్చారు. అనంతరం మృతుడి కుటుంబీకులకు నవీన్‌గౌడ్ వ్యక్తిగతంగా 4వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేసి అండగా తామున్నామని భరోసానిచ్చారు. అదే విధంగా మృతిచెందిన కాంగ్రెస్ కార్యకర్త కట్ట రాములు రైతుబంధు భీమాకు అర్హత కలిగిఉండడంతో సంబంధిత ఏఇఓతో మాట్లాడి మృతుడి కుటుంబీకులతో దరకాస్తు చేయించారు. మృతుడి కుటుంబీకులను పరామర్శించినవారిలో నవీన్‌గౌడ్‌తో పాటు స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు బోదాసు శ్రీశైలం, నిట్ట రాములు, రాసిక రమేష్, కట్ట జంగయ్య, పెంటమల్ల రామదాసు, రాసిక సత్తయ్య, కాస వెంకటయ్య, కట్ట లక్ష్మయ్య,కంచ జంగయ్య తదితరులున్నారు.

## నేడు ఎమ్మెల్యే సబితారెడ్డి పర్యటను విజయవంతం చేయాలి



### జడ్పీటీసీ బొక్క జంగారెడ్డి

కందుకూరు, మేజర్‌న్యూస్ ( జనవరి 30): మహేశ్వరం శాసన సభ్యులు సబితాఇంద్రారెడ్డి పర్యటను విజయవంతం చేయాలని జడ్పీటీసీ బొక్క జంగారెడ్డి మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. బుధవారం ఉదయం 10 గంటలకు మండలం పరిధిలోని మాదాపూర్‌లో రూ.27 లక్షలు, గూడూరులో 2 కోట్ల 22 లక్షల 371 రూపాయలతో అభివృద్ధి, శంకుస్థాపన పనులకు ప్రారంభిస్తారని ఆయన తెలిపారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులు భారీ సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

# ప్రజాహితమే జర్పుల రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ లక్ష్యం

**★ఎక్వాయిపల్లిలో బస్‌షెల్టర్ నిర్మాణ పనులకు ట్రస్ట్ చైర్మన్, జడ్‌పిటిసి దశరథ్‌నాయక్ భూమిపూజ**

**★మతుడి కుటుంబీకులను పరామర్శించి రూ.5వేల ఆర్థిక సహాయం**





కడ్తాల్, మేజర్‌న్యూస్ (జనవరి 30): అనారోగ్యంతో బాధపడుతున్న పేదలు, అకాలమరణాలతో ఇంటిపెద్దను కోల్పోయిన అభాగ్యులకు అండగా నిలుస్తున్న ప్రజాహితమే లక్ష్యంగా జర్పుల రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ ముందుకు సాగుతున్నట్లు కడ్తాల్ జడ్‌పిటిసి, జర్పుల రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ జర్పుల దశరథ్‌నాయక్ తెలిపారు. కల్వకుర్తి నియోజకవర్గ వ్యాప్తంగా అన్ని మండలాల్లో సేవా కార్యక్రమాలు విస్తృతం చేసి ఆపదలో ఉన్నవారికి తనవంతు తోడ్పాటునందిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. కడ్తాల్ మండలం ఎక్వాయిపల్లి గ్రామంలో ప్రయాణీకుల సౌకర్యార్థం తన ట్రస్ట్ ద్వారా బస్‌షెల్టర్ నిర్మాణ పనులకు స్థానిక నాయకులతో కలిసి మంగళవారం జడ్‌పిటిసి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా స్థానిక నాయకులు , ప్రజాప్రతినిధులు జడ్‌పిటిసి దశరథ్‌నాయక్‌ను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు. అనంతరం అదే గ్రామంలో ఈనెల 29న సాయంత్రం మృతి చెందిన బత్తోజీ భిక్షపతి కుటుంబ సభ్యులను దశరథ్‌నాయక్ పరామర్శించి జర్పుల రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్టు ద్వారా 5వేల రూపాయల ఆర్థికసహాయం అందజేశారు. అంతకుముందు బస్‌షెల్టర్ భూమిపూజ అనంతరం ఆయన మాట్లాడుతూ ఉన్నంతలో పరులకు సహాయపడాలన్న తలంపుతో తన కుమారుడి స్మారకార్థం జర్పుల రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్‌ను ఏర్పాటుచేసి పేదలకు సహాయసహకారాలతో పాటు మండలంలోని గ్రామాలు, తాండాలలో ప్రజలకు మౌళిక వసతుల కల్పన, సమస్యల పరిష్కారానికి కృషిచేస్తున్నట్లు తెలిపారు. రాబోవు రోజుల్లో తన ట్రస్ట్ ద్వారా మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించి పేదలకు అండగా నిలుస్తామని దశరథ్‌నాయక్ భరోసానిచ్చారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి ఆనంద్, కడ్తాల్ , ఎక్వాయిపల్లి సర్పంచ్‌లు గూడూరు లక్ష్మీనర్సింహ్మారెడ్డి, జంగం సుగుణ సాయిలు, రైతు సమన్వయసమితి కో - ఆర్డినేటర్ జోగు వీరయ్య, ఉపసర్పంచ్‌లు రామకృష్ణ, ముత్యాలు, నాయకులు ఎర్రోల్ల రాఘవేందర్, వెంకటేష్ ,చందోజీ, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ సభలతోనే సమస్యల పరిష్కారం

**- జడ్‌పిటిసి దశరథ్‌నాయక్, సర్పంచ్ లక్ష్మీనర్సింహ్మారెడ్డి**



కడ్తాల్, మేజర్‌న్యూస్ (జనవరి 30): కడ్తాల్ గ్రామపంచాయతీ కార్యాలయంలో మంగళవారం ప్రత్యేక గ్రామసభను సర్పంచ్ గూడూరు లక్ష్మీనర్సింహ్మారెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి జడ్‌పిటిసి జర్పుల దశరథ్‌నాయక్, వైస్ ఎంపిపి ఆనంద్‌లు ముఖ్య అతిధులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో జడ్‌పిటిసి మాట్లాడుతూ గ్రామపంచాయతీలలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి, అభివృద్ధికి గ్రామసభలే వేధిక అన్నారు.ప్రజలు, ప్రజాప్రతినిధుల సమక్షంలో ప్రణాళిక రూపొందించడం ద్వారానే గ్రామాభివృద్ధి సాధ్యమవుతుందని తెలిపారు. గడిచిన ఐదు సంవత్సరాల పరిపాలనలో సర్పంచ్, ఉప సర్పంచ్, పాలకవర్గం సభ్యులు సమిష్టిగా కలిసి పనిచేసి కడ్తాల్ గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపారని ఆయన కొనియాడారు. ఈ సందర్భంగా సర్పంచ్ లక్ష్మీనర్సింహ్మారెడ్డి మాట్లాడుతూ గడిచిన 5సంవత్సరాలలో ప్రస్తుత పాలకవర్గం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల అధికారుల సూచనల మేరకు గ్రామ ప్రజలు, ప్రజాప్రతినిధులు, అధికారులు, పంచాయతి పాలకవర్గం, సిబ్బంది సహాయ సహకారాలతో అనేక అభివృద్ధి పనులు పూర్తిచేసినట్లు తెలిపారు. కడ్తాల్ గ్రామాభివృద్ధికై పంచాయతి పాలకవర్గానికి సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు సర్పంచ్ వివరించారు. అనంతరం జడ్‌పిటిసి దశరథ్‌నాయక్, వైస్ ఎంపిపి ఆనంద్‌లు గ్రామ సర్పంచ్ లక్ష్మీనర్సింహ్మారెడ్డి, పాలకవర్గసభ్యులను పూలమాలలు, శాలువాలతో సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ రామకృష్ణ వార్డు సభ్యులు మల్లయ్య, బిక్షపతి, కేశని మహేష్, దోనాదుల మహేష్, గణేష్, సింగిల్ విండో డైరెక్టర్ చేగూరి వెంకటేష్, మాజీ సర్పంచ్ వేణుగోపాల్, నాయకులు భాస్కర్ రెడ్డి,లాయక్ అలీ, చందోజి, క్యామ వెంకటయ్య, రామచంద్రయ్య, శ్రీను, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అనుమానాస్పదంగా వ్యక్తి ఆత్మహత్య



ఇబ్రహీంపట్నం,మేజర్ న్యూస్ (జనవరి 30): చెట్టుకి ఉరివేసుకొని ఓ వ్యక్తి అనుమానాస్పదంతో ఆత్మహత్య చేసుకున్న సంఘటన ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలో పోచారం గ్రామంలో మంగళవారం చోటుచేసుకుంది. ఈ సంఘటనకు సంబంధించిన వివరాలు పోలీసులు తెలిపిన ప్రకారం ఇలా ఉన్నాయి. రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండలం పోచారం గ్రామం సమీపంలో నగరంలోని వనస్థలివురం ఎస్.కే.డి నగర్ కి చెందిన అంకారావు (47) అనే వ్యక్తి ఓ చెట్టుకి ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడనీ తెలిపారు. గ్రామస్తులు ఇచ్చిన సమాచారం మేరకు పోలీసులు సంఘటన స్థలానికి హుటాహుటిన చేరి మృ్యా ఎతికి గల కారణాలు పరిశీలించినట్లు తెలిపారు. మృ్యాఎతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు పేర్కొన్నారు. ఈ సంఘటనపై బంధువులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరువుతున్నట్లు సీఐ పేర్కొన్నారు.

## మహాత్మునికి ఘన నివాళి



కూకట్ పల్లి మేజర్ న్యూస్ :భారతదేశానికి స్వాతంత్ర్య సాధించి పెట్టిన మహనీయుడు జాతిపిత మహాత్మాగాంధీ ఆదర్శంగా తీసుకొని ఆయన అడుగుజాడల్లో ప్రతి ఒక్కరు నడవాలని కూకట్ పల్లి కి చెందిన ఆర్యవైశ్య అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ మేడ్చల్ జిల్లా కార్యదర్శి ఎల్లకొండ జయ్ కుమార్ గుప్తా తెలిపారు. మంగళవారం గాంధీజీ వర్ధంతిని పురస్కరించుకొని కూకట్ పల్లిలో నిర్వహించిన కార్యక్రమానికి హాజరై గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం గాంధీజీ చేసిన సేవలను కొనియాడుతూ ఆయనను స్మరించుకున్నారు. అదే విధంగా దీనబంధు కాలనీలోని గ్లోబల్ మోడల్ హైస్కూల్లో మేడ్చల్ జిల్లా ప్రధాన కార్యదర్శి పెండ్యాల నాగరాజు గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

## మైసిగండి ఆలయ హుండీకి రూ.14.12231ల ఆదాయం



కడ్తాల్, మేజర్‌న్యూస్ (జనవరి 30): కడ్తాల్ మండలం మైసిగండి మైసమ్మ దేవత ఆలయంలో మంగళవారం హుండీ లెక్కింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆలయ ఫౌండర్ ట్రస్టీ రామావత్ లక్ష్మిసిరోళి, కార్యనిర్వాహణాధికారిణి ఆర్. స్నేహలతల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఈ కార్యక్రమానికి దేవాదాయధర్మాదాయ శాఖ ఇన్‌స్పెక్టర్ ప్రణిత్‌కుమార్ హాజరై హుండీలెక్కింపును పర్యవేక్షించారు. ఈసందర్భంగా గడిచిన 69రోజులకు గాను భక్తుల నుండి అమ్మవారి హుండీకి 14లక్షల 12వేల232 రూపాయల ఆదాయం సమకూరినట్లు ఫౌండర్‌ట్రస్టీ లక్ష్మిసిరోళి, కార్యనిర్వాహణాధికారిణి స్నేహలతలు తెలిపారు. ఇట్టి ఆదాయాన్ని కడ్తాల్ కెనరా బ్యాంక్ ఆలయ ఖాతాలో జమ చేసినట్లు వారు వివరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చక, ఉద్యోగులు ఆర్.పి భాస్కర్, అరుణ్, మాధారం యాదగిరిగౌడ్, బి. చంద్రయ్య, వెంకట్ రమణ, సంతోష్ కుమార్, కృష్ణ, రాములు, దేవేందర్, రమాదేవి, శ్రీనివాసులు, కృష్ణయ్య, చారి, హర్షవర్ధన్ రెడ్డి, బ్యాంక్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మాగాంధీకి నివాళులర్పించిన తెలుగుదేశం పార్టీ నాయకులు



గండిపేట్, మేజర్‌న్యూస్ (జనవరి 30) : జాతిపిత మహాత్మాగాంధీ దేశానికి అందించిన సేవలు చిరస్మరణీయమని తెలుగుదేశం పార్టీ తెలంగాణ రాష్ట్ర దళిత విభాగం ప్రధాన కార్యదర్శి గూడెపు రాఘవులు అన్నారు. మంగళవారం మహాత్మాగాంధీ వర్ధంతిని పురస్కరించుకొని ఎన్టీఆర్ ట్రస్ట్ భవన్ కార్యాలయంలో ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మహాత్మాగాంధీ అడుగు జాడల్లో ప్రతి ఒక్కరూ నడవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జాతీయ ప్రధాన కార్యదర్శి పోలీసు సభ్యులు బక్కని నరసింహ్మలు, రాష్ట్ర ఉపాధ్యక్షులు సామ భూపాల్‌రెడ్డి, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బీజేఎంసీ నూతన భవనంపై త్రిబుల్ ఎక్స్ ఏర్పాటు చేయడాన్ని ఖండించిన నవీన్ ముదిరాజ్



గండిపేట్, మేజర్‌న్యూస్ (జనవరి 30) : బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ నూతన భవనంపై త్రిబుల్ ఎక్స్ గుర్తింపు పెట్టి నిర్మాణం చేయడాన్ని కిస్మత్‌పూర్ మాజీ వార్డు సభ్యులు నవీన్ ముదిరాజ్ ఖండించారు. ఈ మేరకు ఆయన అభ్యంతరాన్ని వ్యక్తం చేశారు. నవీన్ ముదిరాజ్ అభ్యంతరంపై కార్పోరేషన్ అధికారులు త్రిబుల్ ఎక్స్ గుర్తింపును తొలగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. త్రిబుల్ ఎక్స్‌ను అధికారులు తొలగించడం సంతోషం వ్యక్తం చేశారు. అధికారుల పని తీరును హర్షించారు. త్రిబుల్ ఎక్స్ స్థానంలో బీజేఎంసీ అని చిహ్నాన్ని ఏర్పాటు చేయాలని అధికారులను కోరారు.